https://www.sreechakranews.com

# శ్రీచక్ర

SREECHAKRA TELUGU DAILY

సంపుటి 7 | సంచిక 237 | కర్నూలు | గురువారం, 11 జనవరి 2024 | పేజీలు 8 | వెల రూ. 5.00

Published from Kurnool | Vijayawada | Ananthapuramu | Kadapa | Chittoor | Nellore | Prakasham | East Godavari | West Godavari | Hyderabad





# అన్ని రంగాలను రివర్స్‌లో పెట్టిన జగన్

- సంక్రాంతి కూడా జరుపుకోలేని దుస్థితిలో జనం
- మద్యపాన నిషేధం పేరుతో దోపిడీకి తెర
- జగన్ అప్పల అప్పారావు..ఆయన సినిమా అయిపోయింది
- బొబ్బిలి రా కదలిరా సభలో టిడిపి అధినేత చంద్రబాబు

బొబ్బిలి, జనవరి10 (శ్రీచక్ర):

రాష్ట్రంలో అన్ని రంగాలను సీఎం జగన్ రివర్స్ గేర్‌లో పెట్టారని.. ఆయన మాత్రం దేశంలోనే అత్యంత ధనవంతుడిగా ఎదిగారని తెదేపా అధినేత చంద్రబాబు దుయ్యబట్టారు. వైకాపా ప్రభుత్వ పాలనలో పేదలు సంక్రాంతి పండగను కూడా చేసుకోలేని పరిస్థితి తలెత్తిందని విమర్శించారు. తెదేపా అధికారంలో ఉన్నప్పుడు పండగ సమయంలో ఉచితంగా సరకులిచ్చామని గుర్తుచేశారు. తమ హయాంలో పేదల కోసం అన్న క్యాంటీన్‌లను తీసుకొచ్చి రూ.5కే పేదల కడుపు నింపామని చెప్పారు. విజయనగరం జిల్లా బొబ్బిలిలో నిర్వహించిన 'రా.. కదలి రా' బహిరంగ సభలో ఆయన మాట్లాడారు. 2



# తృతీయ ఆర్థిక వ్యవస్థగా భారత్

## గుజరాత్ అంతర్జాతీయ సదస్సులో మోడీ

గాంధీనగర్,జనవరి10(శ్రీచక్ర) :

భవిష్యత్తులో ప్రపంచంలోనే తృతీయ ఆర్థిక వ్యవస్థగా భారత్ ఎదుగుతోందని ప్రధాని నరేంద్ర మోదీ అన్నారు. అంతర్జాతీయ ఏజెన్సీల అధ్యయనంలో ఈ విషయం వెల్లడైందని తెలిపారు. బుధవారం గుజరాత్‌లోని గాంధీనగర్‌లో జరిగిన 'గుజరాత్ అంతర్జాతీయ సదస్సు 2024'లో ప్రధాని పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి యూఏఈ అధ్యక్షుడు షేక్ మహ్మద్ బిన్ జయీద్ అల్ నహ్యాన్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఆయన రాక భారత్-యూఏఈ మధ్య సంబంధాలను మరింత బలోపేతం చేస్తుందని మోదీ అన్నారు. ప్రపంచ ఆర్థిక వ్యవస్థ వృద్ధిలో స్థిరత్వానికి మూల స్తంభంగా,విశ్వమిత్రగా, సమస్యలకు పరిష్కారాలు కనుగొనగలిగే సాంకేతిక కేంద్రంగా, ప్రతిభావంతులైన యువత కలిగిన శక్తివంతమైన కేంద్రంగా భారత్‌ను అంతర్జాతీయ సమాజం చూస్తోంది. ఉమ్మడి లక్ష్యాలను నిర్దేశించుకుని వాటిని సాధించగలమనే భావనను ప్రపంచ దేశాలకు భారత్ కలిగించిందని అన్నారు. ఇటీవలే భారత్ 75 ఏళ్ల స్వాతంత్ర్య వేడుకలను చేసుకుంది. రాబోయే 25 ఏళ్లు భారత్‌కు అమృత కాలం. ఈ 25 ఏళ్లలో భారత్‌ను అభివృద్ధి చెందిన దేశంగా నిలపాలని లక్ష్యంగా పెట్టుకున్నాం. ప్రపంచంలో భారత్ మూడో ఆర్థిక వ్యవస్థగా ఎదుగుతుందనేందుకు నాది భరోసా అని ప్రధాని మోదీ తెలిపారు. భారత చరిత్రలో నరేంద్ర మోదీ అత్యంత విజయవంతమైన ప్రధాని అని రిలయన్స్ ఇండస్ట్రీస్ ఛైర్మన్ ముకేశ్ అంబానీ అన్నారు. గుజరాత్ అంతర్జాతీయ సదస్సులో పాల్గొన్న ఆయన.. ప్రధాని నాయకత్వంపై ప్రశంసలు కురిపించారు. 'భారతీయులు ఎక్కువగా 'మోదీ హైతో ముమ్‌కిన్ హై'అని ఎందుకు అంటున్నారని విదేశాల్లోని మిత్రులు నన్ను అడుగుతారు. దానికి నేను చెప్పే సమాధానం.. భారత ప్రధాని తన సంకల్పంతో సవాళ్లను అధిగమించి అసాధ్యాన్ని కూడా సుసాధ్యం చేశారు. అందుకే భారతీయులు మోదీ హైతో ముమ్‌కిన్ హై అంటారని చెప్పానని తెలిపారు.



# మున్సిపల్ సమ్మె విరమణ

• కార్మికులతో ప్రభుత్వ చర్చలు సఫలం • సంఘాల ప్రతినిధులతో బొత్స తదితరుల చర్చలు

అమరావతి,జనవరి10(శ్రీచక్ర) :

ఆంధ్రప్రదేశ్‌లో మున్సిపల్ కార్మిక సంఘాలతో ప్రభుత్వం జరిపిన చర్చలు సఫలమయ్యాయి. దాంతో సమ్మెను తాత్కాలికంగా విరమిస్తున్నట్లు ప్రకటించాయి కార్మిక సంఘాలు. ప్రభుత్వం ఇచ్చిన హామీలను జీవోల రూపంలో విడుదల చేసిన తరువాత పూర్తిగా సమ్మెను విరమిస్తామని కార్మిక సంఘాల నేతలు తెలిపారు. మున్సిపల్ కార్మిక సంఘాలతో చర్చల అనంతరం మంత్రి బొత్స సత్యనారాయణ మీడియాతో మాట్లాడారు. మున్సిపల్ కార్మికులు సమస్యలపై ప్రభుత్వం సానుకూలంగా ఉందన్నారు. రూ. 21 వేల వేతనంతో పాటు, ఇతర సదుపాయాలు కల్పిస్తామన్నారు. 2



# రాహుల్ గాంధీకి మణిపూర్ ప్రభుత్వం షాక్

- న్యాయ యాత్రకు అనుమతి ఇవ్వలేమని వెల్లడి

న్యూఢిల్లీ,జనవరి10(శ్రీచక్ర) :

మణిపూర్ రాజధాని ఇంఫాల్‌లో జనవరి14 నుంచి ప్రారంభమయ్యే భారత్ జోడో న్యాయ్ యాత్రపై ఉత్కంఠ నెలకొంది. రాష్ట్రంలో తీవ్ర ఉద్రిక్త పరిస్థితులు ఉన్నాయని, యాత్రకు అనుమతి ఇవ్వలేమని మణిపూర్ ప్రభుత్వం స్పష్టం చేసింది. మణిపూర్ సర్కార్ నిర్ణయంపై కాంగ్రెస్ నేతలు మండిపడుతున్నారు. అయితే షెడ్యూల్ ప్రకారమే రాహుల్‌గాంధీ భారత్ జోడో న్యాయ్ యాత్ర కొనసాగుతుందని కాంగ్రెస్ వర్గాలు చెబుతున్నాయి. ఇప్పటికే యాత్రకు అన్ని ఏర్పాట్లు పూర్తయ్యాయని, ప్రజల నుంచి మంచి స్పందన లభిస్తోందని ఆ పార్టీ నేతలు చెబుతున్నారు. ఇంఫాల్ లోని మరో ప్రాంతం నుంచి యాత్ర ప్రారంభమవుతుందని వెల్లడించారు. భారత్ జోడో యాత్ర విజయవంతం కావడంతో మణిపూర్‌లో ప్రారంభమై ముంబైలో ముగియనున్న 'భారత్ జోడో న్యాయ యాత్ర'




చేయాలని కాంగ్రెస్ పార్టీ నిర్ణయించింది. అయితే ఈ యాత్ర ప్రారంభం కాకముందే కాంగ్రెస్ పార్టీకి గట్టి ఎదురుదెబ్బ తగిలింది. వాస్తవానికి, యాత్ర ఎక్కడ నుండి ప్రారంభించాలో మణిపూర్ ప్రభుత్వం అనుమతి ఇవ్వడానికి నిరాకరించింది. ఈ యాత్ర జనవరి 14 నుంచి ప్రారంభం కానుంది. కానీ ఇప్పటికీ అనుమతి లేకపోవడంతో ప్రయాణం ప్రమాదంలో పడింది. మణిపూర్ ప్రభుత్వ నిర్ణయంపై కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి కేసీ వేణుగోపాల్ స్పందించారు. ఇది రాజకీయ ప్రయత్నం కాదని, యాత్రను రాజకీయం చేయవద్దని ఆయన అన్నారు. మణిపూర్ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు, సీనియర్ కాంగ్రెస్ ఎమ్మెల్యే కె మేఘచంద్ర, పార్టీ నేతల బృందంతో కలిసి బుధవారం ఉదయం ముఖ్యమంత్రి ఎన్ బీరెన్ సింగ్‌ను కలిశారు. సమావేశం అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ.. రాష్ట్రంలో శాంతిభద్రతల పరిస్థితిని సాకుగా చూపుతూ భేటీ సందర్భంగా సీఎం అనుమతి నిరాకరించారని అన్నారు. ఇదిలావుంటే మణిపూర్ నుంచి ముంబై వరకు 6,500 కిలోమీటర్ల మేర సాగే ఈ చారిత్రాత్మక యాత్ర యువత, మహిళలు, రైతులు, పేదలకు న్యాయం చేయాలని కోరుతున్నట్లు కాంగ్రెస్ నేత కెసి వేణుగోపాల్ తెలిపారు. రాహుల్ గాంధీ నేతృత్వంలో మణిపూర్‌లోని ఇంఫాల్‌లో ప్రారంభమయ్యే ఈ యాత్ర దేశంలోని 15 రాష్ట్రాల గుండా ముంబయిలో ముగుస్తుంది. ఇప్పుడు ఈ యాత్ర మార్గంలో అరుణాచల్ ప్రదేశ్ కూడా చేర్చారు.

# మున్సిపల్ సమ్మె విరమణ

- కార్మికులతో ప్రభుత్వ చర్చలు సఫలం
- సంఘాల ప్రతినిధులతో బొత్స తదితరుల చర్చలు



**అమరావతి,జనవరి10(శ్రీచక్ర) :**



ఆంధ్రప్రదేశ్‌లో మున్సిపల్ కార్మిక సంఘాలతో ప్రభుత్వం జరిపిన చర్చలు సఫలమయ్యాయి. దాంతో సమ్మెను తాత్కాలికంగా విరమిస్తున్నట్లు ప్రకటించాయి కార్మిక సంఘాలు. ప్రభుత్వం ఇచ్చిన హామీలను జీవోల రూపంలో విడుదల చేసిన తరువాత పూర్తిగా సమ్మెను విరమిస్తామని కార్మిక సంఘాల నేతలు తెలిపారు. మున్సిపల్ కార్మిక సంఘాలతో చర్చల అనంతరం మంత్రి బొత్స సత్యనారాయణ మీడియాతో మాట్లాడారు. మున్సిపల్ కార్మికులు సమస్యలపై ప్రభుత్వం సానుకూలంగా ఉందన్నారు. రూ. 21 వేల వేతనంతో పాటు, ఇతర సదుపాయాలు కల్పిస్తామన్నారు. సమ్మె కాలానికి జీతాలు కూడా చెల్లిస్తామని తెలిపారు మంత్రి. అలాగే, చనిపోయిన కార్మికుల కుటుంబాలకు ఎక్స్ గ్రేషియా ఇస్తామన్నారు. ప్రమాదవశాత్తు మరణిస్తే 5-7 లక్షల వరకు సాయం పెంచామని తెలిపారు మంత్రి. 2019 నుంచి దరఖాస్తు చేసుకోని మృతుల కుటుంబాలు ఇప్పుడు చేసుకున్నా ఎక్స్ గ్రేషియా ఇస్తామన్నారు మంత్రి. ఇక ఈ సంక్రాంతి పండుగకు ప్రతి కార్మికునికి రూ. 1000 కొత్త బట్టలు కొనుగోలుకు ఇస్తామని ప్రకటించారు మంత్రి బొత్స సత్యనారాయణ. ప్రభుత్వ ఇచ్చిన హామీలకు కార్మిక సంఘాలు ఆమోదం తెలిపాయని, అలాగే, హామీ అమలు కోసం గురువారం సాయంత్రానికి జీవో జారీ చేస్తామని మంత్రి బొత్స సత్యనారాయణ తెలిపారు. మున్సిపల్ కార్మికుల డిమాండ్లపై ప్రభుత్వం సానుకూలంగా స్పందించిందన్నారు కార్మిక సంఘాల నేతలు. కొన్ని డిమాండ్లకు ప్రభుత్వం స్పందించి హామీ ఇచ్చిందని తెలిపారు. రూ. 21వేలకు వేతనం పెంచాలని కోరామని, ప్రభుత్వం అందుకు అంగీకరించిందన్నారు. సమ్మె కాలంలో జీతం, కేసుల ఉపసంహరణ కు హామీ ఇచ్చారని తెలిపారు. రాజధాని ప్రాంత కార్మికులను కూడా మున్సిపల్ పరిధిలోకి తేవాలని కోరామని, ఈ అంశాన్ని పరిశీలించి చెబుతామన్నారని తెలిపారు. గురువారం నాడు మినిట్స్ కాపీ, మూడు రోజుల్లో జిఒ ఇస్తామని మంత్రి చెప్పినట్లు కార్మిక సంఘాలు వెల్లడించాయి. ఇతర ఇంజనీరింగ్ విభాగాల సమస్యలపై తొమ్మిది మందితో కమిటీ వేస్తామని చెప్పారని అన్నారు. అలాగే, ఔట్ సోర్సింగ్‌లో ఉన్న సిబ్బందిని కాంట్రాక్టు పరిధిలోకి తేవాలని కోరామని, దీనిపై పరిశీలిస్తామని చెప్పినట్లు తెలిపారు. ప్రస్తుతం అయితే సమ్మె తాత్కాలికంగా విరమిస్తున్నామని, జీవో వచ్చాక వాటిని పరిశీలించి తదుపరి ప్రకటన చేస్తామన్నారు కార్మిక సంఘాల నేతలు. గురువారం నుంచి మున్సిపల్ కార్మికులందరూ పనుల్లోకి వెళ్లాలని ప్రకటించారు. ఒకవేళ ప్రభుత్వం ఇచ్చిన హామీలు జీవోలో లేకపోతే మళ్లీ సమ్మె ఆలోచన చేస్తామని కార్మిక సంఘాల నేతలు హెచ్చరించారు.

# వైసీపీకి మరో బిగ్ షాక్

- పార్టీని వీడుతున్నట్లు మాజీమంత్రి పార్థసారథి ప్రకటన

**విజయవాడ,జనవరి10(శ్రీచక్ర) :**

ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీ ఎన్నికలు సమీపిస్తున్న వేళ...వలసలు జోరందుకుంటున్నాయి. వైసీపీలో ప్రాధాన్యత దక్కని నేతలు, టికెట్ రాని వారంతా...అధికార పార్టీకి రాం రాం అంటున్నారు. ఇప్పటికే ఇద్దరు ఎమ్మెల్సీలు సి రామచంద్రయ్య, వంశీక్రిష్ణ యాదవ్ తో పాటు ఎమ్మెల్యేలు జగన్ కు గుడ్ బై చెప్పారు. రామచంద్రయ్య టీడీపీలో చేరగా, వంశీక్రిష్ణ యాదవ్ జనసేన తీర్థం పుచ్చుకున్నారు. తాజాగా ఆ జాబితాలోకి మాజీ మంత్రి కొలుసు పార్థసారథి చేరారు. టీడీపీ విశాఖ తూర్పు ఎమ్మెల్యే వెలగపూడి రామకృష్ణ, మైలవరం నేత బొమ్మసాని సుబ్బారావు...పార్థసారథిని కలిశారు. ఆయన కార్యాలయంలోనే వెలగపూడి, బొమ్మసాని సుబ్బారావు... పార్థసారథితో చర్చలు జరిపారు. మాజీ మంత్రి తెలుగుదేశం పార్టీలో చేరేందుకు అంగీకారం తెలిపినట్లు తెలుస్తోంది. ఈ నెల 18న గుడివాడలో జరిగే రా కదలిరా బహిరంగసభలో...చంద్రబాబు సమక్షంలో పార్థసారథి తెలుగుదేశం పార్టీలో చేరాలని నిర్ణయించుకున్నట్లు తెలుస్తోంది. మాజీ మంత్రి, పెనమలూరు ఎమ్మెల్యే పార్థసారథి పార్టీ మారుతారన్న ప్రచారంతో వైసీపీ హైకమాండ్ అలెర్ట్ అయింది. ఇప్పటికే పార్థసారథితో రీజనల్ కోఆర్డినేటర్లు అయోధ్య రామిరెడ్డి, మర్రి రాజశేఖర్, ఎమ్మెల్యే కైలే సమావేశమై చర్చించారు. ఆ తర్వాత.. సీఎంవోకు తీసుకెళ్లారు. ముఖ్యమంత్రి జగన్‌తో భేటీ అయ్యారు. ఆ సమావేశంలో కృష్ణా జిల్లా పార్టీ అధ్యక్షుడు పేర్ని నాని, ఎమ్మెల్యే కొడాలి నాని కూడా పాల్గొన్నారు. సారథి శిష్యుడుగా ఉన్నటువంటి కైలే ప్రస్తుతం పామర్రు ఎమ్మెల్యేగా ఉన్నారు. సారథి పార్టీ వీడితే తనకు కూడా ఇబ్బందులు వస్తాయని ఆందోళనతో కైలే అనిల్ ఉన్నట్టు లోకల్ టాక్. దీంతో వైసీపీ నేతలు రంగంలోకి దిగి ఆయనను బుజ్జగించారు. అయినప్పటికీ పార్థసారథి మెత్తబడలేదు.కొంతకాలంగా వైసీపీతో అంటీముట్టనట్లు వ్యవహరిస్తున్నారు కొలుసు పార్థసారథి. ఇటీవల జరిగిన సామాజిక సాధికారత బస్సు యాత్రలో తన ఆవేదన వెళ్లగక్కారు. ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి, వైసీపీ గుర్తించకపోయినా... నియోజకవర్గం ప్రజలు మాత్రం తనను గుర్తించారని అన్నారు. ఎన్నికల్లో పోటీ చేసిన ప్రతిసారి గెలిపించారని అన్నారు. సీనియర్ నేత అయినప్పటికీ...తనకు మంత్రి పదవి దక్కలేదని సన్నిహితులు వద్ద వాపోయారు. వైసీ?పీ అధిష్టానం తనకు సరైన గుర్తింపు ఇవ్వలేదని పార్థసారథి వాపోయినట్లు తెలుస్తోంది. ఞార్థసారథి మూడుసార్లు ఎమ్మెల్యేగా గెలుపొందారు. 2004లో ఉయ్యూరు నియోజకవర్గం నుంచి కాంగ్రెస్ అభ్యర్థిగా పోటీ చేసి విజయం సాధించారు. వైఎస్ రాజశేఖర్ రెడ్డి కేబినెట్‌లో పశుసంవర్ధక, డెయిరీ డెవలప్‌మెంట్, ఫిషరీస్, వెటర్నరీ యూనివర్శిటీ శాఖల మంత్రిగా పని చేశారు. నియోజకవర్గాల పునర్వ్యవస్థీకరణ తర్వాత 2009 ఎన్నికల్లో పెనమలూరు నియోజకవర్గం నుంచి పోటీ చేసి రెండోసారి అసెంబ్లీలో అడుగు పెట్టారు. ఎన్. కిరణ్ కుమార్ రెడ్డి మంత్రివర్గంలో విద్యాశాఖ మంత్రిగా పని చేశారు. 2014లో ఓటమి పాలయిన పార్థసారథి...2019లో వైసీపీ అభ్యర్థిగా పెనమలూరు నుంచి పోటీ చేసి...టీడీపీ అభ్యర్థి బోడే ప్రసాద్ పై 10వేలకు పైగా ఓట్ల మెజార్టీతో గెలుపొందారు.

# అన్ని రంగాలను రివర్స్‌లో పెట్టిన జగన్






- అన్ని రంగాలను రివర్స్‌లో పెట్టిన జగన్
- సంక్రాంతి కూడా జరుపుకోలేని దుస్థితిలో జనం
- మద్యపాన నిషేధం పేరుతో దోపిడీకి తెర
- జగన్ అప్పుల అప్పారావు..ఆయన సినిమా అయిపోయింది
- బొబ్బిలి రా కదలిరా సభలో టిడిపి అధినేత చంద్రబాబు

**బొబ్బిలి, జనవరి10 (శ్రీచక్ర):**

రాష్ట్రంలో అన్ని రంగాలను సీఎం జగన్ రివర్స్ గేర్‌లో పెట్టారని.. ఆయన మాత్రం దేశంలోనే అత్యంత ధనవంతుడిగా ఎదిగారని తెదేపా అధినేత చంద్రబాబు దుయ్యబట్టారు. వైకాపా ప్రభుత్వ పాలనలో పేదలు సంక్రాంతి పండగను కూడా చేసుకోలేని పరిస్థితి తలెత్తిందని విమర్శించారు. తెదేపా అధికారంలో ఉన్నప్పుడు పండగ సమయంలో ఉచితంగా సరకులిచ్చామని గుర్తుచేశారు. తమ హయాంలో పేదల కోసం అన్న క్యాంటీన్‌లను తీసుకొచ్చి రూ.5కే పేదల కడుపు నింపామని చెప్పారు. విజయనగరం జిల్లా బొబ్బిలిలో నిర్వహించిన 'రా.. కదలి రా' బహిరంగ సభలో ఆయన మాట్లాడారు.

పేదల బలహీనతను ఆసరా చేసుకుని వైకాపా ప్రభుత్వం దోచుకుంటోంది. అధికారంలోకి రాగానే మద్యపాన నిషేధమని జగన్ చెప్పారు. నిషేధం చేయకపోతే ఓట్లు అడగనన్నారు. ఇవాళ అనేక రకాల మద్యం తీసుకొచ్చి పేదలను దోచుకుంటున్నారు. జగన్ అప్పుల పాపారావు.. విపరీతంగా అప్పులు చేశారు. రాష్ట్రాన్ని గంజాయి ఆంధ్రప్రదేశ్‌గా మార్చేశారు. పిల్లలకు దాన్ని అలవాటు చేశారు. గంజాయి నిర్మూలనపై ఒక్క రోజైనా సీఎం సమీక్ష నిర్వహించారా అని నిలదీసారు. వైకాపా అధికారంలోకి వచ్చాక 9సార్లు విద్యుత్ ఛార్జీలు పెంచారు. ఇప్పుడు కరెంటు రాదు.. ధరలు మాత్రం పెరుగుతూనే ఉంటాయి. తెదేపా తప్పకుండా అధికారంలోకి వస్తుంది.. ఛార్జీలు తగ్గిస్తాం. సౌర, పవన విద్యుత్‌ను అందుబాటులోకి తీసుకొస్తాం. వినూత్న ఆలోచనలు, పద్ధతులతో ఖర్చులు తగ్గించే ప్రయత్నం చేస్తాం. ఒక్క ఉద్యోగం కూడా ఇవ్వకుండా

యువతను మోసం చేశారు. తెదేపా అధికారంలోకి వచ్చాక ఉద్యోగాలు ఇస్తాం. నిరుద్యోగులకు రూ.3వేల భృతి చెల్లిస్తాం. జగన్ చెప్పేవన్నీ అసత్యాలే. అధికారంలోకి వచ్చాక పింఛన్ రూ.3వేల ఇస్తామని.. జగన్ మాట తప్పారు. 2019లో తెదేపా అధికారంలోకి వచ్చి ఉంటే మొదటి నుంచే రూ.3వేలు ఇచ్చేవాళ్లం. వైకాపాకు ఓటేస్తే మళ్లీ అందరినీ బానిసలుగా మారుస్తారని చంద్రబాబు ప్రజలను హెచ్చరించారు.

రా.. కదలిరా నినాదం ఐదు కోట్ల మంది ఆంధ్రుల కోసం అని చెప్పారు. తెలుగు ప్రజలు ఐటీలో తలెత్తుకొని తిరిగేలా చేసిన ఘనత టీడీపీది అని అన్నారు. తనకు కష్టం వస్తే 90 దేశాలు స్పందించాయన్నారు.

టీడీపీ అధికారంలోకి వచ్చిన వెంటనే రాష్ట్రమంతా అన్నా క్యాంటిన్లు పునః ప్రారంభిస్తామని స్పష్టం చేశారు. తొమ్మిది సార్లు విద్యుత్ ఛార్జీలు పెంచిన చెత్త ప్రభుత్వం వైసీపీ అంటూ మండిపడ్డారు. టీడీపీ అధికారంలోకి వచ్చిన తరువాత విద్యుత్ ఛార్జీలు పెరగవన్నారు. జగన్ అంటే అప్పుల అప్పారావంటూ వ్యాఖ్యలు చేశారు. గంజాయి అమ్మేస్తున్నారని, మట్టి మింగేస్తున్నారని మండిపడ్డారు. జగన్‌కు పోయే రోజులు దగ్గరపడ్డాయన్నారు. పరిశ్రమలు పెడతామనే వారి నుంచి వైసీపీ నేతలు వాటాలడగటంతో పారిశ్రామిక వేత్తలు పారిపోయారన్నారు. ఐదేళ్లలో 20 లక్షల ఉద్యోగాలిచ్చే బాధ్యత తనదని హామీ ఇచ్చారు. జగన్ నిరుపేద అంట? పాపం ఆయనకి డ్రాయరు కూడా లేదు అంటూ ఎద్దేవా చేశారు. జగన్‌కు ఓటేస్తే బానిసలైపోతామన్నారు. మంత్రి బొత్స ఏం మాట్లాడుతారో ఆయనకే అర్థం కాదన్నారు. ఉత్తరాంధ్రాలో వెనుకబడిన కులాలను తొక్కేసి విజయసాయిరెడ్డి, వైవీ సుబ్బారెడ్డికి వైసీపీ పట్టం కట్టిందని వ్యాఖ్యలు చేశారు. మన తాత తండ్రుల భూమి పట్టాలపై జగన్ ఫోటో పెట్టారని.. ఆయనేమైన వెంకటేశ్వరస్వామా, ఏసుప్రభువా ? అంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రజల ఆస్తులకు రక్షణ లేని ఏ చట్టాన్నైనా ఆమోదించ మన్నారు. వైసీపీ ఓడిపోతే రాష్ట్రం గెలుస్తుందన్నారు. వైసీపీ సినిమా అయిపోయిందన్నారు. అందితే జుత్తు, అందకపోతే కాలు పట్టుకునే సిద్దాంతం జగన్ ది అంటూ విరుచుకుపడ్డారు. బూతులు మాట్లాడే వైసీపీ నేతలకు బహుమానాలన్నారు. జగన్ ది రోత రాజకీయమన్నారు. ఎచ్చెర్ల ఎమ్మెల్యే దెబ్బకి సాక్షి విలేకరి ఆత్మహత్య చేసుకుంటే కేసు కూడా పెట్టలేదు సైకో అంటూ విరుచుకుపడ్డారు. తాను వచ్చిన తరువాతే రోడ్లకు మహర్ధశ వస్తుందని చంద్రబాబు నాయుడు పేర్కొన్నారు.

# జమిలి ఎన్నికలపై 5వేల సూచనలు

- మాజీ రాష్ట్రపతి కోవింద్ కమిటీకి పలు సలహాలు

**న్యూఢిల్లీ, జనవరి10(శ్రీచక్ర) :**

మాజీ రాష్ట్రపతి రామ్‌నాథ్ కోవింద్ నేతృత్వంలో 'వన్ నేషన్-వన్ ఎలక్షన్'పై ఏర్పాటైన కమిటీకి ప్రజల నుంచి పెద్ద ఎత్తున స్పందన వస్తోంది. ఇప్పటికే 5,000కు పైగా సూచనలు అందాయి. దేశంలో ఏకకాలంలో ఎన్నికలు నిర్వహించేందుకు ప్రస్తుతం ఉన్న చట్టపరమైన పరిపాలనా విధానంలో మార్పులు చేసేందుకు ఈ ఉన్నత స్థాయి కమిటీ గత వారం ప్రజల నుంచి సూచనలు కోరింది. ఇప్పటివరకు 5,000కు పైగా ఇమెయిల్‌లు వచ్చాయని సంబంధిత వర్గాలు తెలిపాయి. జనవరి 15 వరకు అందిన సూచనలను పరిగణనలోకి తీసుకుంటామని ఉన్నత స్థాయి కమిటీ బహిరంగ నోటీసులో తెలిపింది. గతేడాది సెప్టెంబర్‌లో ఈ కమిటీని ఏర్పాటు చేశారు. అప్పటి నుంచి రెండు సమావేశాలు జరిగాయి. ఈ కమిటీ ఇటీవల రాజకీయ పార్టీలకు లేఖలు రాసి 'పరస్పరం అంగీకరించిన తేదీ'లో ఏకకాలంలో ఎన్నికలు నిర్వహించాలనే ఆలోచనపై వారి అభిప్రాయాలను కూడా కోరింది. తర్వాత పార్టీలకు రిమైండర్ పంపింది. ఆరు జాతీయ పార్టీలు, 33 రాష్ట్ర స్థాయి పార్టీలు, ఏడు నమోదైన గుర్తింపు లేని పార్టీలకు లేఖలు పంపారు. ఏకకాలంలో ఎన్నికలు నిర్వహించడంపై లా కమిషన్ అభిప్రాయాలను కూడా కమిటీ స్వీకరించింది. నిబంధనల ప్రకారం రాజ్యాంగం, ఇతర చట్టబద్ధంగా ఉన్న అంశాలను దృష్టిలో ఉంచుకుని, ప్రజల సభలు (ఒనీబజీశిరజీ), రాష్ట్ర అసెంబ్లీలు, మునిసిపాలిటీలు, పంచాయతీలకు ఏకకాలంలో ఎన్నికలు నిర్వహించడం కోసం ఈ కమిటీపరిశీలించి సిఫార్సులు చేస్తుంది.

# కాంగ్రెస్‌లో చేరిన పలువురు నేతలు

**విజయవాడ, జనవరి10(శ్రీచక్ర) :**

కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర వ్యవహారాల ఇన్‌చార్జ్ మాణిక్కం ఠాగూర్ ఆధ్వర్యంలో మాజీ ఎమ్మెల్యేలు కాంగ్రెస్ పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. స్థానిక ఆంధ్రరత్నా భవన్‌లో బుధవారం పీసీసీ కార్యవర్గ సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మాణిక్కం ఠాగూర్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మాణిక్యం ఠాగూర్ ఆధ్వర్యంలో డీవై దాస్, డేవిడ్ రాజు, నిర్మాత కల్యాణ్ చక్రవర్తి.. కాంగ్రెస్ పార్టీలో చేరారు. మాణిక్యం ఠాగూర్ మాట్లాడుతూ దేశానికి ప్రధానిగా మోదీ ఉంటే రాష్ట్రానికి ప్రత్యేక హోదా రాదన్నారు. అలాగే ఇతర ప్రాజెక్టులు ఏపీ అమల్లోకి రావని చెప్పారు. కాంగ్రెస్ అధికారంలోకి వస్తే రాష్ట్రానికి రావాల్సినవన్నీ వస్తాయని తెలిపారు. ఏపీ ఎంపీలు బీజేపీకి అనుకూలంగా వ్యవహరిస్తున్నారని ఆయన పేర్కొన్నారు.

# అత్యాచార బాధిత బాలికకు ఊరట

- గర్భవిచ్ఛిత్తికి కోర్టు అనుమతి

**భోపాల్, జనవరి10(శ్రీచక్ర) :**

అత్యాచారానికి గురై గర్భం దాల్చిన బాలిక కేసులో మధ్యప్రదేశ్ కోర్టు బుధవారం కీలక తీర్పు వెలువరించింది. ఆమె గర్భవిచ్ఛిత్తికి అనుమతిస్తూ తీర్పు వెలువరించింది. సాగర్ జిల్లాకు చెందిన 17 ఏళ్ల బాలిక 2023 అక్టోబర్ 23న అత్యాచారానికి గురైంది. దీంతో ఆమె గర్భం దాల్చింది. ఆమె తండ్రి ఈ విషయం తెలుసుకుని నిందితుడిపై పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశాడు. ఫిర్యాదు ప్రకారం నిందితుడిపై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీతోపాటు పోక్సో తదితర సెక్షన్ల కింద కేసు నమోదైంది. నిందితుడిని పోలీస్‌లు అరెస్ట్ చేసి మధ్యప్రదేశ్ హైకోర్టులో ప్రవేశ పెట్టారు. అప్పటికే బాలిక 8 వారాల గర్భవతి అని నిర్ధారణ అయింది. చిన్నతనంలోనే గర్భం రావడం, ఆమె తన కాళ్లపై తాను నిలబడలేని పరిస్థితి రాకుండా ఉండేందుకు గర్భవిచ్ఛిత్తికి అనుమతి ఇవ్వాలని ఆమె తరఫు న్యాయవాది కోర్టును అభ్యర్థించారు. దీనిపై విచారించిన కోర్టు గర్భవిచ్ఛిత్తికి అనుమతించింది. ఈ పిటిషన్‌ను జస్టిస్ జీఎస్ ఆహ్లూవాలియా ధర్మాసనం విచారించింది. అంతకు ముందు బాధితురాలి తండ్రి జిల్లా చీఫ్ జ్యుడీషియల్ మేజిస్ట్రేట్ ముందు ఆమె అత్యాచారానికి గురైందని అఫిడవిట్‌ను సమర్పించాలని ఆదేశించింది. ఒకవేళ నిందితుడు అత్యాచారం చేయలేదని , తనకు తాను మేజర్‌గా బాలిక అంగీకరిస్తే ట్రయల్ కోర్టు తన నివేదికను ప్రాసిక్యూటిక్స్ డిపాజిషన్ షీట్‌తో పాటు కోర్టు రిజిస్ట్రార్ జనరల్ ముందు సమర్పించాలని ఆదేశిస్తున్నట్టు ఉత్తర్వుల్లో పేర్కొంది. విచారణ అధికారి అఫిడవిట్ ధృవీకరించబడిన కాపీని పొందాక, దానిని కేసు డైరీలో ఉంచాలి. ఆ తరువాత దానిని మెడికల్ బోర్డు ముందు సమర్పించాలి. అప్పుడే బోర్డు గర్భవిచ్ఛితికి అనుమతిస్తుందని కోర్టు ఉత్తర్వులో పేర్కొంది. బాలిక తండ్రి పిటిషన్ మేరకు కోర్టు ఈ తీర్పు వెలువరించింది.

# శ్రీశైలంలో సంక్రమణ బ్రహ్మోత్సవాలు

**నంద్యాల, జనవరి10(శ్రీచక్ర) :**

శ్రీశైల మహాక్షేత్రంలో మకర సంక్రమణ పుణ్యకాలన్ని పురస్కరించుకొని జనవరి 12వ తేదీ నుంచి 18వ తేదీ వరకు మకర సంక్రాంతి బ్రహ్మోత్సవాలు నిర్వహిస్తామని దేవస్థానం ఈవో పెద్ది రాజు తెలిపారు. పంచాహ్నిక దీక్షతో 7 రోజుల పాటు జరిగే ఈ బ్రహ్మోత్సవాలు ఈనెల 18న ముగుస్తాయని... ఆలయ సాంప్రదాయాన్ని అనుసరించి మల్లికార్జునస్వామికి ఏటా రెండు సార్లు.. సంక్రాంతికి,శివరాత్రికి దేవస్థానం బ్రహ్మోత్సవాలు నిర్వహిస్తున్నారు. ఈ సంక్రాంతి బ్రహ్మోత్సవాలలో భాగంగా ఈనెల 12 న ఉదయం 8.30 గంటలకు స్వామివారి యాగశాల ప్రవేశంతో సంక్రాంతి బ్రహ్మోత్సవాలకు శ్రీకారం చుట్టనున్నారు. అదేరోజు సాయంత్రం 5 గంటలకు అంకురార్పణ అగ్ని ప్రతిష్టాపన 7 గంటలకు ధ్వజారోహణ సకల దేవతలను బ్రహ్మోత్సవాలకు ఆహ్వానం పలుకుతూ ధ్వజపటం అవిష్కరిస్తామని అధికారులు తెలిపారు. బ్రహ్మోత్సవాల భాగంగానే శ్రీస్వామి అమ్మవార్లకు ప్రతిరోజు విశేష పూజలు నిర్వహించనున్నారు. బ్రహ్మోత్సవాలు ప్రారంభమైన రెండోరోజు నుంచి శ్రీ స్వామి అమ్మవార్లకు ప్రతిరోజు సాయంత్రం విశేషపూజలు, వాహనసేవలు నిర్వహిస్తామని.. ఈనెల 15వ తేదీ మకర సంక్రాంతి పురస్కరించుకొని స్వామి అమ్మవారికి బ్రహ్మోత్సవ కళ్యాణం, అలాగే మకర సంక్రాంతి బ్రహ్మోత్సవాలు భాగంగా చిన్న పిల్లలకు భోగి పండ్లు, మహిళలకు ముగ్గుల పోటీలు నిర్వహిస్తునట్లు ఈవో పెద్డిరాజు తెలిపారు.

# క్రీడాకారులకు క్రీడా సామాగ్రి పంపిణీ





**పెద్దకడబూరు, జనవరి 10 (శ్రీచక్ర) :**

పెద్దకడబూరు మండల పరిధిలోని చిన్నతుంబళం గ్రామంలోని సచివాలయం - 1 మాజీ ఎంపీటీసీ యల్లప్ప, సచివాలయ - 2లో ఎంపీటీసీ బడెమ్మ ఆధ్వర్యంలో బుధవారం వేర్వేరుగా డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ చిత్రపటానికి వైసీపీ నాయకులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సామాజిక న్యాయ విగ్రహ ఏర్పాటుకు సంతకాలు సేకరణ జరిగిందన్నారు. గ్రామస్థాయిలో గెలుపొందిన విజేతలకు ఆడుదాం ఆంధ్ర క్రీడాకారులకు క్రీడా సామాగ్రిని అందజేశారు. ఈ కార్యక్రమంలో వైసీపీ నేతలు తెలుగు చిన్న వీరేష్, లక్ష్మన్న, కడబూరి, మహాదేవ తదితరులు పాల్గొన్నారు.

## క్రీడాకారులకు సర్పంచ్ చంద్రశేఖర్ జెర్సీ విరాళం



**పెద్దకడబూరు, జనవరి 10 (శ్రీచక్ర) :**

పెద్దకడబూరు మండల పరిధిలోని దొడ్డిమేకల గ్రామంలో ఆడుదాం ఆంధ్రా పోటీలలో భాగంగా 15 మంది క్రీడాకారులకు సర్పంచ్ చంద్రశేఖర్ బుధవారం క్రీడా దుస్తులను విరాళంగా అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామీణ స్థాయిలో ఉన్న క్రీడా నైపుణ్యతను వెలికి తీసేందుకు ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ఆడుదాం ఆంధ్ర కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. క్రీడాకారులు గెలుపు ఓటములు సమానంగా తీసుకొని క్రీడా స్ఫూర్తిని ప్రదర్శించాలన్నారు. ఈ కార్యక్రమంలో వైసీపీ నాయకులు వెంకటేశ్వర్ రెడ్డి, శివరామిరెడ్డి, హనుమంతు, మనోహర్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా నాయకుడు టి.జి భరత్ ఆధ్వర్యంలో బ్రహ్మశ్రీ చాగంటి కోటేశ్వరరావు ప్రవచనాలు

- మొదటి రోజు గోమాత వైభవం గురించి చాగంటి కోటేశ్వరరావు ప్రవచనాలు



**కర్నూలు, జనవరి 10(శ్రీచక్ర) :**

కర్నూల్ నగరంలో బ్రహ్మశ్రీ చాగంటి కోటేశ్వరరావు ప్రవచనాలు మొదటి రోజు ఘనంగా జరిగాయి. బుధవారం నగరంలోని ఎస్ఏపీ క్యాంపులోని టి.జి వెంకటేష్ అవుట్ డోర్ స్టేడియంలో ప్రజా నాయకుడు టి.జి భరత్ ఆధ్వర్యంలో ఈ వేడుకలు నిర్వహించారు. టి.జి భరత్.. చాగంటి కోటేశ్వరరావు దంపతులకు ఘనంగా స్వాగతం పలికి పూలమాలతో సత్కరించారు. అనంతరం ఆయన చాగంటి దంపతుల ఆశీర్వాదాలు తీసుకున్నారు. రెండు రోజులు నిర్వహించే ప్రవచనాల్లో భాగంగా బుధవారం గోమాత వైభవం గురించి చాగంటి కోటేశ్వరరావు ప్రవచనం చెప్పారు. ఈ కార్యక్రమానికి వేలాదిగా ప్రజలు తరలివచ్చారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులూ తలెత్తకుండా టి.జి.బి యూత్ సభ్యులు అన్ని ఏర్పాట్లు చేశారు.



## పొలం పనులకు వెళుతూ వ్యక్తి మృతి కేసు నమోదు

**ప్రొద్దుటూరు, జనవరి 10 (శ్రీచక్ర) :**



రాజుపాలెం మండలంలోని తొండల దిన్నె గ్రామానికి చెందిన గాలిపోతుల రవిరాజు వయసు 59 తండ్రీ భూషణం అను వ్యక్తి బుధవారం తొండలదిన్నె, టంగుటూరు గ్రామాల మధ్యన ఉన్న తన పొలానికి వెళుతూ మార్గమధ్యంలో ముందర వెళుతున్న ఎద్దుల బండిని తప్పించబోయి తన మోటార్ సైకిల్ నుండి అదుపుతప్పి క్రింద పడి ప్రొద్దుటూరు ప్రభుత్వ ఆస్పత్రికి తరలిస్తుండగా మార్గమధ్యంలో చనిపోయాడని,మృతుని కుమారుడైన గాలిపోతుల రాజ్ కుమార్ ఇచ్చిన పిర్యాదు మేరకు రాజుపాలెం ఏ ఎస్ ఐ సిద్దయ్య కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

## కడప మున్సిపాలిటీ ఆఫీస్ ముందు పారిశుద్ధ్య కార్మికుల వినూతన నిరసన

**కడప సిటీ, జనవరి 10 (శ్రీచక్ర) :**



కడప పట్టణమందు మున్సిపల్ వర్కర్స్ యూనియన్ (సిఐటియు) నాయకులు మాట్లాడుతూ ఇన్ని రోజులుగా పారిశుద్ధ్య కార్మికులు వినూతన పద్ధతుల్లో నిరసన తెలిపినప్పటికీ, ప్రభుత్వం మొండి వైఖరి మారలేదు అన్నారు. ప్రభుత్వ అధికారులు కార్మికుల యొక్క నిరసనలను ఎన్ని రకాలుగా భగ్నం చేద్దామనుకున్నా, మాలో ఉన్న ఐక్యత భావాన్ని ఎవరూ కూడా విడదీయలేరని అన్నారు. ఈరోజు నిరసన సందర్భంగా మున్సిపల్ ఆఫీసు ముందు రంగవల్లిలో గొబ్బెమ్మలు పెట్టి చెక్కభజన తోటి కోలాటం ఆడుతూ వారి యొక్క నిరసన తెలియపరిచారు. యూనియన్ నాయకులు మాట్లాడుతూ ప్రభుత్వ మొండి వైఖరి మాని కార్మికుల యొక్క న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని వారు కోరారు.

## దివ్యాంగులకు బ్యాటరీ ట్రైసైకిళ్ళు పంపిణీ

- ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్ రెడ్డి

**ప్రొద్దుటూరు, జనవరి 10 (శ్రీచక్ర) :**

స్థానిక అనిబిసెంట్ మున్సిపల్ ఉన్నత పాఠశాల క్రీడా మైదానంలో బుధవారం ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్ రెడ్డి దివ్యాంగులకు ట్రైసైకిళ్లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ భీమునిపల్లి లక్ష్మీదేవి నాగరాజు వైసిపి రాష్ట్ర అదనపు కార్యదర్శి పోరెడ్డి నరసింహారెడ్డి కౌన్సిలర్లు కమల్ భాష పట్టణ అధ్యక్షులు కామిశెట్టి బాబు వైసీపీ జిల్లా అధికార ప్రతినిధి పగిడాల దస్తగిరి ఏపీ ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధికార ప్రతినిధి సుధాకర్ మాదిగ వైసిపి నాయకులు ఎద్దుల రాయపరెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## కర్నూలులో బీసీల ఐక్యత చాటి చెప్పాలి



- జయహో బీసీ కార్యక్రమంపై బీసీ నాయకుల ముఖ్య సమావేశం టీడీపీ ఇన్‌చార్జ్ టి.జి భరత్

**కర్నూలు, జనవరి 10(శ్రీచక్ర):**

కర్నూల్లోని వాడవాడలో ఉన్న బీసీల్లో చైతన్యం తీసుకురావాలని కర్నూలు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జి టి.జి భరత్ అన్నారు. బుధవారం నగరంలోని మౌర్య ఇన్‌లో జయహో బీసీ కార్యక్రమంపై టి.జి భరత్ ఆధ్వర్యంలో కర్నూలు నియోజకవర్గ బీసీ నాయకుల ముఖ్య సమావేశం జరిగింది. ఈ సమావేశంలో జయహో బీసీ కార్యక్రమం కార్యచరణపై చర్చించారు. ఈ సందర్భంగా టి.జి భరత్ మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీకి బీసీలు వెన్నెముక అన్నారు. పార్టీ ఆవిర్భావం నుండి బీసీలకు తగిన గుర్తింపు ఉందన్నారు. టిడిపి హయాంలో బీసీలకు జరిగిన మేలుతో పాటు ప్రస్తుతం బీసీలు ఎదుర్కొంటున్న ఇబ్బందులను ప్రజల్లోకి బలంగా తీసుకువెళ్లాలని సూచించారు. తమ ప్రభుత్వం ఉన్నప్పుడు బీసీలకు స్వయం ఉపాధి రుణాలు, చేతి వృత్తులకు ఆదరణ పథకం కింద రాయితీపై పరికరాలు అందిచినట్లు గుర్తు చేశారు. ప్రస్తుతం పేద ప్రజలు ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్నారన్నారు. బీసీలు బలహీనులు కాదని, బలవంతులన్నదే తమ పార్టీ సిద్ధాంతమని టి.జి భరత్ పేర్కొన్నారు. కర్నూల్లో ఉన్న బీసీలందరూ ఏకం కావాల్సిన సమయం ఆసన్నమైందన్నారు. కర్నూల్లో తన తండ్రి టి.జి వెంకటేష్ అధికారంలో ఉన్నప్పుడు ప్రజలకు ఎంతో సేవ చేశారన్నారు. అర్హులకు సంక్షేమ పథకాలు అందించడంతో పాటు కర్నూలును ఎంతో అభివృద్ధి చేశారని తెలిపారు. ఆయన హయాంలో ప్రజల కోసం నగరంలో 24 కమ్యూనిటీ హాల్స్ కట్టించారన్నారు. అధికారంలో లేకపోయినా తమ టిజివి గ్రూప్స్ తరుపున తాము ప్రజలకు సేవ చేస్తున్న విషయాన్ని నాయకులందరూ ప్రజలకు వివరించాలన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర కార్యదర్శి నాగశ్వర్ యాదవ్, నియోజకవర్గ పరిశీలకులు శ్రీనివాసమూర్తి, నగర అధ్యక్షుడు నాగరాజు యాదవ్, స్టేట్ బీసీ సెల్ ఆర్గనైజింగ్ సెక్రటరీ సంజీవలక్ష్మి, వీరశైవ సాధికార కమిటీ రాష్ట్ర కన్వీనర్ శివరాజ్, కార్పొరేటర్ పరమేష్, సీనియర్ బీసీ నాయకులు సత్రం రామకృష్ణుడు, తిరుపాల్ బాబు, దాశెట్టి శ్రీనివాసులు, రాంబాబు, రమణమూర్తి, సుభాష్ చంద్రబోస్, తదితరులు పాల్గొన్నారు.

## రానున్న ఎన్నికల్లో చంద్రబాబును ఆదరించండి

- మాజీ ఎమ్మెల్యే నంద్యాల వరదరాజులరెడ్డి



**ప్రొద్దుటూరు, జనవరి 10 (శ్రీచక్ర) :**

రానున్న సార్వత్రిక ఎన్నికల్లో మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడును ఆదరించాలని మాజీ ఎమ్మెల్యే నంద్యాల వరదరాజులరెడ్డి తెలిపారు. బుధవారం బాబు షురిటి భవిష్యత్తుకు గ్యారంటీ కార్యక్రమంలో భాగంగా 51వరోజు శివాలయం రోడ్డులోని బాలాజీ క్లాత్ మార్కెట్ నందిని క్లాత్ మార్కెట్ నందు వాణిజ్య సముదాయాల నందు తెలుగుదేశంపార్టీ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాల ముందస్తు మానిపెస్టోను ప్రచారం చేశారు. వచ్చే ఎన్నికలలో సైకిల్ గుర్తుకు ఓటేసి చంద్రబాబు నాయుడుని ముఖ్యమంత్రిని చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ ఆసం రఘురామిరెడ్డి, తెదేపా పట్టణ మాజీ అధ్యక్షుడు ఘంటశాల వెంకటేశ్వర్లు, క్లాత్ మార్కెట్ అసోషియేషన్ వారు తిరుమలరెడ్డి వైభవ్ రామకృష్ణారెడ్డి యువకుమార్ రాఘవ బ్రహ్మపదస్వామి వేణుగోపాల్ , మాజీ కౌన్సిలర్లు వద్ది బాలుడు పాములేటి నరసింహులు యర్రన్న సోమా బాలయ్య తలారి పుల్లయ్య టప్పా మహబూబ్ బాషా, నాయకులు ధనిరెడ్డి శేఖర్ రెడ్డి, నంద్యాల భార్గవరెడ్డి బోనం గురివిరెడ్డి మార్తల గురివిరెడ్డి గోపవరం లక్ష్మణ్ శెట్టిపల్లె భాస్కర్ బద్వేలి రవీంద్రారెడ్డి సాంబశివుడు జక్కా సింగారయ్య చీమల రాజశేఖరరెడ్డి సుబ్బారెడ్డి వద్ది ఓబులేసు నక్కలదిన్నె సుబ్బారెడ్డి బిబాబు వివేకానందకాలని శివ శెట్టిపల్లె భాసకర్రెడ్డి వంగల నారాయణరెడ్డి రాజుపాలెం శివారెడ్డి దస్తగిరి రిటైర్డ్ లెక్చరర్ చౌటపల్లె రమణారెడ్డి చౌటపల్లె కన్నయ్య జిసిపుల్లయ్య నారాయణ సత్యనారాయణ ప్రతాపరెడ్డి భగతిసింగ్ కాలనీ శంకర్ గుండ్లూరు రమణ వద్దిరెడ్డి రామామునిరెడ్డి మార్తల శ్రీనివాసులరెడ్డి ఆవుల జయరామకృష్ణారెడ్డి దేవిరెడ్డి జయరామిరెడ్డి వెంకటయ్య బోనం గురివిరెడ్డి కేశేపల్లి నాగరాజు పల్లేటి రాముడు గూడామల్లి ఈశ్వరరెడ్డి కేశేపల్లి నాగరాజు మద్దిలేటి రాజుపాలెం సంజీవరెడ్డి ఈశ్వరరెడ్డి నగర్ రామచంద్రారెడ్డి హనుమంతరెడ్డి పొట్టిపాడు ప్రతాప్ వెంకటసుబ్బయ్య నంగనూరుపల్లె రామకృష్ణ వీరుడు వెంకటస్వామి రాచమళ్ళ శ్రీనివాసులు చెన్నమరాజుపల్లె వెంకటసుబ్బయ్య సుబ్బారెడ్డి ఉప్పలూరు శ్రీనివాసులరెడ్డి ద్వారకచర్ల రాఘవరెడ్డి భోగాల గంగిరెడ్డి గండ్లూరు రమణ గూడామల్లి రిటైర్డ్ డిఇ శివారెడ్డి మార్తల గురివిరెడ్డి నంద్యాల ముకుందరెడ్డి చెన్నమరాజుపల్లె వెంకటసుబ్బయ్య నక్కలదిన్నె సుబ్బారెడ్డి వద్దిఓబుళేసు దోడియం వెంకటసుబ్బారెడ్డి ఉప్పలూరు శ్రీనివాసులరెడ్డి వెంకటస్వామి బిబాబు చౌటపల్లె రమణారెడ్డి ఈశ్వరరెడ్డి నక్కలదిన్నె దానియేలు మైనార్టీ నాయకులు గఫార్ అబ్దుల్ రసూల్, సొద్దలదిన్నె దస్తగిరి, మదార్ ఖాదిర్ తదితరులు పాల్గొన్నారు.

email: sreechakratelugu@gmail.com
శ్రీచక్ర కడప/కర్నూలు/నెల్లూరు

# మన సంస్కృతి సంప్రదాయాలను భావితరాలకు పరిచయం చేయాలి





● చల్లా రాజగోపాల్ యాదవ్

**ప్రొద్దుటూరు, జనవరి 10 (శ్రీచక్ర) :**

పట్టణంలోని శివాలయం సమీపంలోని శ్రీ కృష్ణాలయంలో బుధవారం శ్రీకృష్ణాలయ యాదవ సేవా సంఘం ఆధ్వర్యంలో సంక్రాంతి సందర్భంగా నిర్వహించిన ముగ్గుల పోటీలకు విశేష స్పందన లభించింది. ఈ పోటీలలో పెద్ద ఎత్తున మహిళలు పాల్గొన్నారు. ఈ పోటీలకు డాక్టర్ జ్యోతి, వన్ టౌన్ ఎస్ఐ హైమావతి, గృహిణి కుమారి న్యాయనిర్ణేతలుగా వ్యవహరించారు. ఈ ముగ్గుల పోటీలలో మొదటి బహుమతి సుమలత, ద్వితీయ బహుమతి రామ తులసి, మూడవ బహుమతి ఈశ్వరికి కమిటీ తరపున బహుమతులు అందజేయగా, శ్రీకృష్ణుని బొమ్మ ముగ్గు వేసిన సుమలత అనే మహిళకు రామయ్య యాదవ్ ప్రత్యేక బహుమతి అందజేశారు. సంక్రాంతి ముగ్గుల పోటీలో పాల్గొన్న అందరికీ కన్సోలేషన్ బహుమతులు చల్లా రాజగోపాల్ యాదవ్ అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మన సంస్కృతి సంప్రదాయాలు మరవరాదని తెలిపారు. ప్రతి ఒక్కరూ భావితరాలకు తమ సంస్కృతి సంప్రదాయాలను తెలిపి, తమ పండుగలు, విశేషాలు తెలిపి వాటి అభివృద్ధికి కృషి చేయాలని వివరించారు. ఈ కార్యక్రమంలో సంఘం ప్రధాన కార్యదర్శి గండి ఆంజనేయులు, భావన కాలేజీ ప్రిన్సిపల్ రాజారెడ్డి, విశ్రాంత ఉపాధ్యాయులు సుబ్బరాయుడు, మూరబోయిన శ్రీనివాసులు యాదవ్, బంగి శివప్రసాద్. రామయ్య యాదవ్, జయచంద్ర యాదవ్, తదితరులు పాల్గొన్నారు.

## మరోసారి మానవత్వం చాటుకున్న ఎమ్మెల్యే రాచమల్లు

● ముస్లిం యువకుని చికిత్స కొరకు ఐదు లక్షల రూపాయల ఎల్ఓసి అందజేత



**ప్రొద్దుటూరు, జనవరి 10 (శ్రీచక్ర) :**

పట్టణంలోని బాలాజీ నగర్ లో నివాసం ఉండే అక్బర్ అనే మధ్యతరగతి ముస్లిం యువకునికి రెండు కిడ్నీలు ఫెయిల్యూర్ అయ్యి హైదరాబాద్ లో గల కార్పొరేట్ హాస్పిటల్ కి వెళితే లివర్ ట్రాన్స్ప్లటేషన్ చేయాలని అందుకు దాదాపు 12 లక్షల రూపాయలు ఖర్చు అవుతుందని తెలియజేయడంతో వెంటనే వారు శాసనసభ్యులు రాచమల్లు శివప్రసాద్ రెడ్డిని సంప్రదించి విషయం తెలియజేయగా వెంటనే ఎమ్మెల్యే స్పందించి విజయవాడలో గల సచివాలయమునకు ఫోను చేసి ఒక వ్యక్తిని అక్కడికి పంపించి వారం లోపలనే ఐదు లక్షల రూపాయల ఎల్ఓసి తెప్పించి వారికి బుధవారం అందజేశారు. ఈ సందర్భంగా వారు శాసనసభ్యులు రాచమల్లు శివప్రసాద్ రెడ్డికి, ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు.

## యాదవుల ఆత్మీయ సమ్మేళనంలో పాల్గొన్న డిప్యూటీ సీఎం, మేయర్, ఎమ్మెల్సీ రమేష్ యాదవ్




**ప్రొద్దుటూరు, జనవరి 10 (శ్రీచక్ర) :**

జిల్లా కేంద్రమైన కడప నగరంలోని వైయస్సార్ ఆడిటోరియం నందు బుధవారం జరిగిన యాదవుల ఆత్మీయ సమ్మేళనంలో డిప్యూటీ సీఎం అంజాద్ బాషా, వైఎస్ఆర్సిపి జిల్లా అధ్యక్షులు, కడప నగర మేయర్ సురేష్ బాబు, ఎమ్మెల్సీ రమేష్ యాదవ్, ఏపీఎస్ఆర్టీసీ చైర్మన్ దుర్గిరెడ్డి మల్లికార్జున రెడ్డి, జడ్పీ వైస్ చైర్మన్ బాలయ్య, వైఎస్ఆర్సిపి సీనియర్ నాయకులు అఫ్జల్ ఖాన్, టిటిడి బోర్డు మెంబర్ యానాదయ్య పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ ఆర్. రమేష్ యాదవ్ ఆధ్వర్యంలో కొప్పల శివ యాదవ్, తదితరులను వైయస్సార్ సిపి పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు శ్రీ వైయస్ జగన్మోహన్ రెడ్డి చేస్తున్న అభివృద్ధి, సంక్షేమానికి మద్దతుగా వందలాదిమంది తో పార్టీలో చేరానని కొప్పల శివ యాదవ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్సిపి ముఖ్య నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

## 14వ వార్డులో డ్రైనేజీ కాలువల నిర్మాణానికి భూమిపూజ

● ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్ రెడ్డి



**ప్రొద్దుటూరు, జనవరి 10 (శ్రీచక్ర) :**

మున్సిపాలిటీ పరిధిలోని 14వ వార్డులోని షావలి అపార్ట్మెంట్ దగ్గర 7 లక్షల రూపాయల అంచనా వ్యయంతో డ్రైనేజీ కాలువల నిర్మాణానికి బుధవారం ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్ రెడ్డి భూమి పూజ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రొద్దుటూరు పురపాలక సంఘం పరిధిలో ప్రజలకు అవసరమైన అన్ని మౌలిక వసతులు ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. త్రాగునీరు రోడ్లు మురుగునీటి కాలువలతో పాటు ప్రజలకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా పారిశుధ్య వ్యవస్థను మెరుగుపరిచేందుకు కృషి చేస్తున్నామన్నారు. ఇటీవలే పట్టణ ప్రజలకు ప్రతిరోజు త్రాగునీరు అందించేందుకు 150 కోట్లతో అమృత పథకం పూర్తి చేశామన్నారు. ఏ వార్డులోనైనా సమస్యలు నెలకొని ఉంటే స్థానిక కౌన్సిలర్ ద్వారా తమ దృష్టికి తెస్తే తక్షణమే పరిష్కరించే ఏర్పాటు చేస్తామని వివరించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ భీమునిపల్లి లక్ష్మీదేవి నాగరాజు, మున్సిపల్ వైస్ చైర్మన్ సిఎస్ ఖాజామొహిద్దీన్, కౌన్సిలర్ లు జిలాని భాష, మన్నెం సత్యం, కమల్ భాష, కో ఆప్షన్ సభ్యులు మల్లికార్జున యాదవ్, మున్సిపల్ డిఈ వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు.

## వైసీపీ ప్రభుత్వంలో ప్రతి ఒక్క ఇంటికి లబ్ధి చేకూరింది

● పట్టణ అధ్యక్షుడు కామిశెట్టి బాబు




**ప్రొద్దుటూరు, జనవరి 10 (శ్రీచక్ర) :**

వైసిపి ప్రభుత్వంలో ప్రతి ఒక్క ఇంటికి లబ్ధి చేకూరిందని రానున్న ఎన్నికల్లో వైసిపి ప్రభుత్వాన్ని గెలిపించాలని వైసీపీ పట్టణ అధ్యక్షుడు కామిశెట్టి బాబు తెలిపారు. బుధవారం పట్టణంలోని 41వ వార్డులో వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమాన్ని వైసీపీ పట్టణాధ్యక్షులు కామిశెట్టి బాబు ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పట్టణంలోని అన్ని వార్డులలో రోడ్డు, నీటి సరఫరా, మౌలిక సదుపాయాలు కల్పించిన ఘనత వైసీపీ దే అన్నారు. తమ పార్టీ హయాంలో అభివృద్ధి, సంక్షేమం జరిగి వుంటేనే వైసీపీ కి తిరిగి ఓటేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ భీమునిపల్లి లక్ష్మీదేవి నాగరాజు, వైసీపీ మహిళా పట్టణాధ్యక్షురాలు కోనేటి సునంద, కౌన్సిలర్లు రామసుబ్బమ్మ, అనిల్, కమాల్ బాష, కో ఆప్షన్ సభ్యులు మల్లికార్జున యాదవ్, నాయకులు ఆంజనేయులు, రావులకొల్లు నాగేంద్ర, సంజీవ కర్ణ, ముని రత్నం, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## బాధిత రైతులను పరామర్శించిన బొల్లినేని

**ఉదయగిరి/కొండాపురం, జనవరి10 (శ్రీచక్ర) :**



కొండాపురం మండలంలోని సాయిపేట గ్రామ పంచాయతీ లోని ఇసుకపాలెం గ్రామంలో మంగళవారం నాడు అగ్నికి ఆహుతి అయిన వరిగడ్డివాము లకు చెందిన రైతులను ఉదయగిరి మాజీ ఎమ్మెల్యే ,టిడిపి ఇంచార్జ్ బొల్లినేని వెంకట రామారావు బుధవారం నాడు పరామర్శించారు. మంగళవారం సాయంత్రం ఇసుకపాలెం గ్రామానికి చెందిన గనిపినేని కొండబాబు, గనిపినేని మధు అనే రైతులకు చెందిన 17 ఎకరాలలోని వరిగడ్డి అగ్నికి ఆహుతి అవడంతో స్థానిక మండల కన్వీనర్ మామిళ్ళపల్లి ఓంకారం ఈ విషయాన్ని నియోజకవర్గ ఇన్చార్జ్ బొల్లినేని వెంకట రామారావు దృష్టికి తీసుకు వెళ్లడంతో ఆయన సంఘటనా స్థలానికి చేరుకుని పరిశీలించి బాధిత రైతులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం కొండాపురం తహశీల్దార్ తో ఫోన్ లో మాట్లాడేందుకు ప్రయత్నించగా అందుబాటు లో లేక పోవడం తో డిప్యూటీ తాసిల్దార్ తో మాట్లాడి రైతులకు జరిగిన నష్టం వివరాలను జిల్లా కలెక్టర్ కు నివేదిక పంపాలని ఫోన్ లో కోరారు. అలాగే తాను కూడా జిల్లా కలెక్టర్ తో మాట్లాడి బాధితులను ఆదుకునేందుకు కృషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో వల్లూరు వెంకటేశ్వర్లు, కుంకు మోహన్ రావు, ఇర్ల మహేశ్వరరావు, జిల్లా నాయకులు చెరుకూరు వెంకటాద్రి, యారవ కృష్ణయ్య, రైతు నాయకుడు పోలినేని రమేష్, నర్రా చెంచు నాయుడు తోపాటు పలువురు తెలుగుదేశం నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఉదయగిరి కోటపై తెలుగుదేశం జెండా కాయం

● మాజీ జిల్లా పరిషత్ చైర్మన్ రాష్ట్ర తెలుగుదేశం పార్టీ ఆర్గనైజింగ్ సెక్రటరీ చంచల బాబు యాదవ్



**ఉదయగిరి, జనవరి10 (శ్రీచక్ర) :**

ఉదయగిరి మండలంలోని ప్రధాన పట్టణంలో తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు, మాజీ జిల్లా పరిషత్ చైర్మన్, రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ చంచల బాబు యాదవ్ వారి అతిథి గృహంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశం లో ఆయన మాట్లాడుతూ ఉదయగిరి కోట పై తెలుగుదేశం పార్టీ జెండా రెపరెపలాడం ఖాయమని అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నియోజకవర్గంలో ముఖ్యంగా ఉదయగిరి మండలంలో బాబు షూరిటీ భవిష్యత్ గ్యారెంటీ కార్యక్రమం ప్రజా దీవెన యాత్ర లో భాగంగా ఇంటింటికి కార్యక్రమం చేపడుతున్నప్పుడు ప్రజల నుంచి అపూర్వ స్వాగతం పలకడం తెలుగుదేశం పార్టీకి బ్రహ్మరథం పట్టారని తెలిపారు. ఏ వీధికి వెళ్ళిన పేద బడుగు బలహీన వర్గాలు మైనారిటీలు వైసీపీ ప్రభుత్వం పై తీవ్ర వ్యతిరేకత ఉన్నారని చెప్పారు. ప్రజా సమస్యల పరిష్కరించడంలో ఈ వైసిపి రాష్ట్ర ప్రభుత్వం విఫలమైందని అన్నారు. పేదలకు నవరత్నాల పేరుతో పది రూపాయలు ఇస్తూ ప్రజల నుంచి వంద రూపాయలు వివిధ పన్నులు రూపంలో వసూలు చేస్తుందని దుయ్యబట్టారు. పేద బడుగు బలహీన వర్గాలకు మైనారిటీలకు సంక్షేమ పథకాలు నామ మాత్రమే అందుతున్నాయని అంతేకాకుండా బటన్ నొక్కి సంక్షేమ కార్యక్రమాలు అందిస్తున్నటువంటి నిధులు ఇంటి పన్నులు, నీటి కొళాయి పనులు, లైబ్రరీ చార్జీలు, చెత్త పన్ను, గ్యాస్ చార్జీలు, బస్సు చార్జీలు, పెట్రోల్ ధరలు డీజిల్ ధరలు నిత్యవసర సరుకులు ధరలు, బియ్యం ధరలు, ఇలా అన్ని రకాలుగా ధరలు పెరిగిపోవడంతో పేద బడుగు బలహీన వర్గాలు తమ కుటుంబాన్ని పోషించుకోవడం కష్టంగా మారిందని ప్రజలు మహిళలు అంటున్నారని తెలిపారు. అలాగే తమ పిల్లల భవిష్యత్తుకు ఎటువంటి ఉద్యోగాలు, ఉపాధి అవకాశాలు లేక యువత తీవ్రంగా ఇబ్బంది పడుతున్నారని ప్రజలు అంటున్నారని అన్నారు. అలాగే తెలుగుదేశం పార్టీ ఎన్నికల మేనిఫెస్టో బాబు షూరిటీ భవిష్యత్ గ్యారెంటీ సూపర్ సిక్స్ పథకాలు పేద బడుగు బలహీన వర్గాలకు మైనారిటీలకు ప్రజలందరికీ ఎంతగానో ఉపయోగపడతాయని తద్వారా వారి యొక్క జీవన ఉపాధి అభివృద్ధికి దోహదపడతాయని అన్నారు. సూపర్ సిక్స్ పథకాలు ఇంటింటికి కార్యక్రమంలో వ్యవహరిస్తున్నప్పుడు ఆ ఇంటి యొక్క మహిళలు కుటుంబ సభ్యులు సూపర్ సిక్స్ పథకాలు ఎంతగానో ఉపయోగపడతాయని సంతోషం వ్యక్తం చేస్తున్నారని తెలిపారు. నియోజకవర్గ ప్రజలు ఎప్పుడు ఎన్నికలు వస్తాయా జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వాన్ని ఇంటికి సాగనంపటానికి ఎదురు చూస్తున్నారని తెలిపారు. కేవలం వంద రోజుల్లోనే వైసీపీ ప్రభుత్వం పతనం కాబోతుందని రాబోయేది టిడిపి ప్రభుత్వమేనని 160 స్థానాల్లో తెలుగుదేశం పార్టీ అఖండ మెజారిటీతో గెలుస్తుందని మళ్లీ చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి కావడం తథ్యమని అన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్రంలో నిరుద్యోగ యువతకు అండగా బిజెపి యువమోర్చా

- బీజేపీ రాష్ట్ర యువమోర్చా ఉపాధ్యక్షుడు వడ్డే శ్రీనాథ్ రెడ్డి

**జలదంకి, జనవరి10 (శ్రీచక్ర) :**

ప్రాణాలు పణంగా పెట్టి రాష్ట్రంలో నిరుద్యోగ యువతకు అండగా ఉండాలనే ఒక సంకల్పంతో విజయవాడ జింఖానా గ్రౌండ్స్‌లో భారతీయ జనతా యువమోర్చా రాష్ట్ర అధ్యక్షుడు మిట్ట వంశీ కృష్ణ యువమోర్చా నాయకులతో కలిసి ఆమరణ నిరాహార దీక్ష చేపట్టిన సందర్భంలో రెండవ రోజు రాత్రి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి తన పోలీసు బలగాలతో అక్రమంగా దీక్షను భగ్నం చేయటం చాలా దారుణమైన చర్య అని వంశీకృష్ణ మీద పోలీసులు దాడి చేయడం దుర్మార్గ పాలనకు నిదర్శనమని భారతీయ జనతా పార్టీ యువ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షుడు వడ్డే శ్రీనాథ్ రెడ్డి పేర్కొన్నారు. జలదంకి గ్రామంలోనీ తన నివాసంలో ఏర్పాటు చేసిన పత్రికా విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి నిరుద్యోగ యువతీ యువకులకు ఇచ్చిన హామీలను తుంగలో తొక్కి నాలుగేళ్లగా జాబ్ క్యాలెండర్ ను విడుదల చేస్తానని చెప్పి కూడా ప్రతిసారి జనవరి 1న జాబ్ క్యాలెండర్ రిలీజ్ చేయకుండా కల్లబొల్లి మాటలు చెప్పి కాలం వెళ్ళదీస్తున్నారని నిరుద్యోగులకు ఇంతవరకు ఎటువంటి జాబ్ నోటిఫికేషన్ ఇవ్వకుండా కాలయాపన చేస్తున్నారని అన్నారు. జగన్మోహన్ రెడ్డి అధికారంలో రాకముందు ఒక మాట వచ్చిన తర్వాత ఒక మాట చెప్పి నిరుద్యోగులను ఓటు బ్యాంకుగా వాడుకున్నారని వారి ఆశల మీద నీళ్లు జల్లి వారి ఆత్మహత్యలకు కారణమయ్యారని తెలిపారు. ప్రధాన ప్రతిపక్షం తెలుగుదేశం పార్టీ కూడా ఈ విషయంలో మౌనంగా ఉందని కేవలం రాజకీయాలు మాత్రమే చేస్తుందని రానున్న ఎన్నికలకు ప్రణాళికలు రచిస్తుంది గాని ఈ యొక్క రాష్ట్రంలో నిరుద్యోగ సమస్యల మీద గల మెత్తలేదని తెలిపారు. గత నాలుగు సంవత్సరాల నుంచి ఈ రాష్ట్రంలో నిరుద్యోగులకు అండగా వారి సమస్యలపై నిరంతరం పోరాడుతున్నది ఒక్క భారతీయ జనతా పార్టీ యువ మోర్చా నేనని అన్నారు. గతంలో గ్రామస్థాయి నుంచి ధర్నాలు కలెక్టరేట్ ముట్టడి కార్యక్రమాలు ఈ సమస్యపై ఎన్ని చేసినా ప్రభుత్వంకు చీమకుట్టినట్టు కూడా లేదని తమ ప్రాణాలు సైతం లెక్కచేయకుండా భారతీయ జనతా యువమోర్చా నాయకులు ఆమరణ నిరాహార దీక్షను చేపడితే జగన్మోహన్ రెడ్డి కనీసం స్పందించకపోగా పోలీసులను పెట్టించి దీక్షను భగ్నం చేయడమే కాకుండా రాష్ట్ర అధ్యక్షుడు పై విచక్షణ రహితంగా దాడి చేయడం చాలా దుర్మార్గమని పోలీసులను విచారించి వారిపై తగు చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఇప్పటికైనా జగన్ మోహన్ రెడ్డి కళ్ళు తెరిచి జాబ్ క్యాలెండర్ను విడుదల చేయాలని లేని పక్షంలో భారతీయ జనతా యువమోర్చా ఈ యొక్క ఉద్యమం మరింత విస్తృతంగా చేస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో బీజేవైఎం మండల అధ్యక్షుడు వంటేరు రాకేష్ రెడ్డి ఉపాధ్యక్షుడు కమతం బాలకోటయ్య యాదవ్, కార్యదర్శి కుట్టిబాయిన ప్రవీణ్ కుమార్ యాదవ్, లక్ష్మణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.



# క్రీడలు పట్ల యువత ఆసక్తి పెంచుకోవాలి

- వైఎస్ఆర్సిపి మండల పార్టీ అధ్యక్షులు పాలవల్లి మాల కొండారెడ్డి





**జలదంకి, జనవరి10 (శ్రీచక్ర) :**

రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి క్రీడలకు ఎంతో ప్రాధాన్యత ఇస్తూ ఆడదాం ఆంధ్ర క్రీడా పోటీలను ప్రారంభిచి యువతకు ఆదర్శంగా నిలిచాడని, యువతి యువకులకు ఆ పోటీల్లో పాల్గొని రానిస్తున్నారని వైఎస్ఆర్సిపి మండల పార్టీ అధ్యక్షులు పాలవల్లి మాలకొండ రెడ్డి పేర్కొన్నారు. బుధవారం జలదంకి ఉన్నత పాఠశాలలో ని క్రీడ మైదానంలో మండల స్థాయి ఆంధ్ర పోటీలను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన క్రీడాకారులను ఉద్దేశించి మాట్లాడుతూ మండలంలోని 13 సచివాల పరిధిలో ఆడుదాం ఆంధ్ర పోటీల్లో పాల్గొన్న ప్రతి క్రీడాకారుకిఆయన అభినందనలు తెలిపారు.సచివాలయ పరిధిలో ప్రథమ స్థానం సాధించిన జట్లకుమండల స్థాయి పోటీలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. మండల స్థాయి పోటీలను ప్రశాంత వాతావరణంలో జరుగుతున్నాయని ఆయన వివరించారు. మండల స్థాయి పోటీల్లో కబడ్డీ,క్రికెట్, బ్యాడ్మింట్, ఇతర పోటీల్లో మండల స్థాయి నిలిచిన జిల్లాస్థాయిలో పోటీల్లో అర్హత సాధిస్తారని తెలిపారు. కార్యక్రమంలో ఎంపీడీవో సింగయ్య, తాసిల్దార్ రమణారావు, ఎంఈఓ శ్రీధర్, హెడ్ మాస్టర్ కొండారెడ్డి, వైసీపీ నేతలు జిల్లా ప్రచార కార్యదర్శిఇస్కా మదనమోహన్ రెడ్డి, సూరే వెంకట శేషారెడ్డి, తిప్పారెడ్డి ఇందిరమ్మ,క్రీడాకార్లు పాల్గొన్నారు.

# వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కోట మండల కమిటీ సెక్రటరీగా పాముల సురేంద్ర ఎంపిక

- సురేంద్రకి అభినందనలు తెలిపిన స్థానిక గ్రామ,తదితర అభిమానులు



**కోట, జనవరి 10 (శ్రీచక్ర) :**

వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కోట మండల కమిటీలో కోట మండలం కర్లపూడి గ్రామానికి చెందిన పాముల.సురేంద్ర ని కోట మండల పార్టీ సెక్రటరీ గా పార్టీ అధిష్టానం ఎంపిక చేసింది.ఈ సందర్భంగా పలువురు అభినందనలు తెలిపారు.ఈ ఎంపికకు సహకరించిన వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ 9నాయకులు సన్నారెడ్డి.చెంచు రాఘవ రెడ్డికి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కోట మండల అధ్యక్షులు పలగాటి సంపత్ కుమార్ రెడ్డి కి కృతజ్ఞతలు తెలిపారు.అదేవిధంగా పామల.సురేంద్ర పార్టీ తన మీద నమ్మకం తో అప్పగించిన ఈ పదవి కి న్యాయం చేస్తానని,ప్రస్తుతం జరగబోవు ఎన్నికలలో శక్తి వంచనా లేకుండా కృషి చేస్తానని తెలియజేశారు.అంతేకాకుండా కర్లపూడి పంచాయతీ లో వైస్సార్సీపీ నాయకులు కార్యకర్తలు పాముల సురేంద్ర కి అభినందనలు తెలిపారు.

# ఎగువీరారెడ్డిపల్లిలో మకర సంక్రాంతి పురస్కరించుకొనిభారీ అన్నదానం




**గూడూరు రూరల్, జనవరి 10 (శ్రీచక్ర) :**

కార్యక్రమం ముందుగా శ్రీ అయ్యప్ప స్వామికి అభిషేకాలు, అర్చనలు, విశేష పూజలు, శ్రీ అయ్యప్ప స్వామి శరణు ఘోషతో శ్రీ రామ మందిరం నందు శ్రీరాములవారి దేవాలయము నందు శ్రీ అయ్యప్ప స్వామికి తులసి పూజా కార్యక్రమం జరిగినది. తదుపరి మధ్యాహ్నం 12-00 గంటలకు భారీ అన్నదాన కార్యక్రమం జరిగినది. ఈ అన్నదాన కార్యక్రమునకు దాతలు సహకారంతో జరిగినది. ఈ అన్నదానంలో పట్టణ, గ్రామీణ ప్రాంతాల్లోని భక్తులు అధిక సంఖ్యలో తరలిరావడం జరిగినది. తదుపరిభక్తులు శ్రీ అయ్యప్ప స్వామి తీర్థ ప్రసాద స్వీకరించి శ్రీ అయ్యప్ప స్వామి కృపకు పాత్రులైనారు పై కార్యక్రమములో ఓం స్వామి గురు స్వామి మరియు శ్రీ అయ్యప్ప స్వామి భక్తులు తదితరులు పాల్గొన్నారు.



# అంతర్జాతీయంగా నాణ్యమైన పొగాకు మంచి డిమాండ్

- పండుగులను వేలం కేంద్రంలోనే కొనుగోలు చేస్తాం
- పొగాకు బోర్డు చైర్మన్ చిడిపోతు యశ్వంత్ కుమార్



**మర్రిపాడు, జనవరి10 (శ్రీచక్ర) :**

అంతర్జాతీయంగా నాణ్యమైన పొగాకుకు మంచి డిమాండ్ ఉందని పండుగుల్లను సైతం వేలం కేంద్రంలోనే కొనుగోలు చేస్తామని గుంటూరు రీజనల్ పొగాకు బోర్డు చైర్మన్ చిడిపోతు యశ్వంత్ కుమార్ అన్నారు. బుధవారం నాడు డిసిపల్లి పొగాకు వేలం కేంద్రాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా పొగాకు వేలం కేంద్ర రైతు కమిటీ అధ్యక్షులు, రైతు నాయకులు, పొగాకు బోర్డు సభ్యులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా చైర్మన్ చిడిపోతు యశ్వంత్ కుమార్ మాట్లాడుతూ%""% పొగాకు ఉత్పత్తులకు అధికంగా జరుగుతున్న నేపథ్యంలో పొగాకు మంచి డిమాండ్ ఉందని అన్నారు. తాను పొగాకు పండించే రైతు కుటుంబం నుండి వచ్చానని, లాభ నష్టాలు తనకు తెలుసునని అన్నారు. రైతులు, పొగాకు బోర్డు సభ్యులు, వ్యాపారస్తులు అందరూ కలసి కుటుంబంగా లాభాల బాటలో నడవాల్సిన విధానాన్ని వివరించారు. నాణ్యమైన పొగాకు పండించటానికి సూచనలు చేసారు. పొగాకు బోర్డు ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ డాక్టర శ్రీధర్ బాబు ముగిసిన వేలంలో విప్లవాత్మక మార్పులు తీసువచ్చారని అన్నారు. పొగాకు సూర, పండు గుల్లను వేలం కేంద్రాలలో అమ్మకాలు గత సంవత్సరం ప్రారంభించారని అన్నారు. పొగాకు సూరకు ఈ సంవత్సరం అధిక ధర లభించినదని చెప్పారు. అదే విధంగా పండుగుల్లను. కూడ ప్రయోగాత్మకంగా చేసారని అన్నారు. రాబోవు సీజన్లో ఇదే విధానాన్ని కొనసాగిస్తామని, పండుగుల్ల ఎవరైనా సరే బయట కొనుగోలు చేస్తే, లేదా బయట అమ్మకాలు చేస్తే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని అన్నారు. విజిలెన్స్తో తనిఖీలు నిర్వహిస్తామని అన్నారు. పండుగులను కూడ పొగాకు వేలం కేంద్రంలోనే అమ్మాలని దయచేసి బయట అమ్మకాలు చేయవద్దని అన్నారు. అనంతరం డిసిపల్లి వేలం కేంద్ర పరిధిలోని పొగాకు పంటలను మరియు క్యూరింగ్ విధానాన్ని పరిశీలించి రైతులకు పలు సూచనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట వేలం నిర్వహణ అధికారి జి. రాజశేఖర్ రైతు సంఘం నాయకులు నరసప్ప నాయుడు, రైతులు పొగాకు బోర్డు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఎసిబి వలలో చిక్కిన అవినీతి చేపలు

**ఆదిలాబాద్, జనవరి 10 (శ్రీచక్ర) :**

ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో ఏసీబీ దాడులు కలకలం సృష్టించాయి. నిర్మల్, మంచిర్యాల జిల్లాలో ఏసీబీ వరుస దాడులకు అవినీతి చేపలు రెడ్ హ్యాండెడ్‌గా పట్టుబడ్డాయి. నిర్మల్ జిల్లా కడెం మండలంలో ఓ రైతు నుంచి లంచం తీసుకుంటూ కడెం ఎమ్మార్వో, డీటీ పట్టుబడగా.. మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి ఎంపీడీవో కార్యాలయంలో ఏసీబీ అధికారులు జరిపిన దాడుల్లో 15 వేల రూపాయల లంచం తీసుకుంటూ కాసిపేట పంచాయితీ రాజ్ ఏఈ పట్టుబడ్డారు. మంచిర్యాల జిల్లాలోని బెల్లంపల్లి ఎంపిడివో కార్యాలయంపై ఏసీబీ అదికారులు దాడులు నిర్వహించారు. ఈ దాడుల్లో బాదితుని వద్ద నుండి 15 వేలు లంచం తీసుకుంటూ కాసిపేట పంచాయతీ రాజ్ ఏఈ పరంజ్యోతి ఏసీబీ అదికారులకు చిక్కారు. ఏఈ పాత పనికి బిల్లు కోసం లంచం డిమాండ్ చేయడంతో బాధితుడు ఏసీబీని ఆశ్రయించారు. దీంతో ఏఈ పెర్కపల్లి పంచాయతీ సెక్రెటరీ వీరబాబు ద్వారా రూ. 15 వేల రూపాయలు లంచం తీసుకుంటుండగా ఏసీబీకి చిక్కారు. ఏఈ పరం జ్యోతి, పెర్కపల్లి పంచాయతీ కార్యదర్శి వీర బాబును అదుపులోకి తీసుకున్న ఏసీబీ అధికారులు విచారణ కొనసాగిస్తున్నారు.

# పోలేరమ్మని దర్శించుకున్న మాజీ ఎమ్మెల్యే వంటేరు

- ఘన స్వాగతం పలికిన ఉత్సవ కమిటీ సభ్యులు



**జలదంకి, జనవరి10 (శ్రీచక్ర) :**

కావలి మాజీ ఎమ్మెల్యే వంటేరు వేణుగోపాల్ రెడ్డి స్వగ్రామమైన బ్రాహ్మణక్రాక గ్రామంలో జరుగుతున్న పోలేరమ్మ తల్లి జాతరలో వేణుగోపాల్ రెడ్డి పాల్గొని పోలేరమ్మని దర్శించుకుని తీర్థప్రసాదాలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆలయ ఉత్సవ కమిటీ సభ్యులు వంటేరు కు ఘనంగా స్వాగతం పలికారు. ఈ సందర్భంగా వంటేరు మాట్లాడుతూ ఉదయగిరి, కావలి నియోజకవర్గ ప్రజలందరూ సుఖసంతోషాలతో ఉండాలని, ఆయురారోగ్యాలతో, అష్టైశ్వర్యాలతో తుల తూగాలని, ప్రతి కుటుంబానికి అభివృద్ధి జరగాలని, పాడిపంటలు శస్య శ్యామలంగా ఉండి రైతులంతా ఆనందంగా గడపాలని కోరుకున్నారు. అమ్మవారిని దర్శించుకునేందుకు వంటేరు రావడంతో ఆలయానికి వచ్చిన భక్తులంతా ఆప్యాయంగా పలకరించారు. వంటేరు చేస్తున్న సేవలపై అభినందనలు తెలిపారు.

# జేవీవీ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం

**గూడూరు రూరల్, జనవరి 10 (శ్రీచక్ర) :**




తిరుపతి జిల్లా గూడూరు జనవిజ్ఞాన వేదిక, గూడూరు వారి ఆధ్వర్యంలో ప్రభుత్వ ఏరియా ఆసుపత్రి గూడూరు నందు జే.వి.వి. అధ్యక్షులు వేగూరు రాజేంద్రప్రసాద్ మరియు పాతిక మంది యువకులు రక్తదానం చేయడం జరిగింది రాజేంద్ర ప్రసాద్ మాట్లాడుతూ విద్యాదానం తరువాత రక్తదానం ఎంతో గొప్పదని నిరుపేదలకు అవసరమైన రక్తం ప్రభుత్వ ఆసుపత్రి బ్లడ్ బ్యాంక్ నందు ఎలాంటి చార్జీలు లేకుండా పేదలకు అందిస్తారని అందుకోసం జే.వి.వి. ఆధ్వర్యంలో రక్తదానం చేశామని ప్రతి 3 నెలలకు ఒకసారి రక్తదానం చేయడం మంచిదని తెలిపారు. కోవిడ్ టైంలో కూడా జే.వి.వి. సభ్యులు రక్తదానం చేశామని చెప్పారు. ఈ కార్యక్రమంలో బ్లడ్ బ్యాంక్ ఇంచార్జ్ సందీప్ రాజేంద్రప్రసాద్, మౌలాలి, చెంచునారాయణ, రామమోహన్, మస్తాన్, ప్రభాకర్, చిరంజీవి బ్లడ్ బ్యాంక్ సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రపంచవ్యాప్తంగా మెకానికల్, ఎలక్ట్రికల్ కెమికల్, ఇంజనీరింగ్ గ్రూపులకు మంచి డిమాండ్

- ఐఐటి ఢిల్లీ మాజీ డైరెక్టర్ ప్రొఫెసర్ వివిస్ రాజు!

**భీమవరం, జనవరి 10 (శ్రీచక్ర) :**

ప్రపంచవ్యాప్తంగా కోర్ గ్రూపులైన ఎలక్ట్రికల్ మెకానికల్, కెమికల్ ఇంజనీరింగ్ విభాగాల్లో మంచి ప్రాధాన్యత ఉందని అధిక వేతనాలు కూడా లభిస్తున్నాయని ఐఐటి ఢిల్లీ మాజీ డైరెక్టర్ ప్రొఫెసర్ వివిస్ రాజు పేర్కొన్నారు. భీమవరం ఎస్ ఆర్ కె ఆర్ ఇంజనీరింగ్ కళాశాలలో బుధవారం ఆయన పట్టణంలో ఇంజనీరింగ్ కళాశాల అధ్యాపకులు నిర్దేశించి కోర్ గ్రూప్ ప్రాధాన్యత పై ఆయన మాట్లాడారు. కార్యక్రమానికి ఎస్ ఆర్ కె.ఆర్ ఇంజనీరింగ్ కళాశాల డైరెక్టర్ డాక్టర్ ఎం జగపతి రాజు అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా ప్రొఫెసర్ వివిస్ రాజు మాట్లాడుతూ భారత ప్రభుత్వం ప్రధానమంత్రి నరేంద్ర మోడీ 1947 నాటికి ప్రపంచానికి దీటుగా భారతదేశాన్ని అభివృద్ధి చేయాలన్న లక్ష్యసాధనలో ఇంజనీర్ల పాత్ర ఎంతో ఉందని అన్నారు. రానున్న 15 సంవత్సరాలలో ఆర్ అండ్ డి విభాగం చాలా వృద్ధి చెందుతుందని మెకానికల్ సివిల్ ఎలక్ట్రికల్ కోర్ గ్రూపులకు చెందిన వేలాది గ్రాడ్యుయేట్స్ అవసరం ఉందని ఆయన నొక్కి చెప్పారు. ఇప్పటికీ దేశంలో చాలా సంస్థలకు నిపుణులైన కోరు గ్రూప్ ఇంజనీరింగ్ గ్రాడ్యుయేట్స్ అందుబాటులో లేరని ఆయన గుర్తు చేశారు. ఇటీవల కాలంలో చాలా ప్రైవేట్ ఇంజనీరింగ్ కళాశాలలో కంప్యూటర్స్, ఐటీ కి ప్రాధాన్యత ఇచ్చి కోర్ గ్రూపులను తగ్గించి వేయటం పట్ల ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. అధ్యాపకులు విద్యార్థులు వారి తల్లిదండ్రులను కూడా మోటివేట్ చేయాలని సూచించారు. ఇంజనీరింగ్ విద్యార్థులకు మంచి ప్రాజెక్టులు నిర్మాణాలు, భారీ పరిశ్రమలు అవి ఏ విధంగా పనిచేస్తున్నాయి అక్కడున్న యంత్రాలు ఏ విధంగా పనిచేస్తున్నాయి, ఉత్పత్తి ఏ విధంగా జరుగుతుంది అనే విషయాలు విద్యార్థులకు స్వయంగా అవగాహన కలిగించే విధంగా చేయాలని సూచించారు. కార్యక్రమంలో అమెరికాకు చెందిన ప్రముఖ సివిల్ ఇంజనీరింగ్ నిపుణులు విఆర్ రాజు, ప్రముఖ మెకానికల్ ఇంజనీరింగ్ నిపుణులు పివిస్ రాజు, కేంద్ర



ప్రభుత్వ సైన్స్ అండ్ టెక్నాలజీ మాజీ ఉన్నతాధికారి డి ఆర్ ప్రసాద్ రాజు, సివిల్ ఇంజనీరింగ్ నిపుణులు డాక్టర్ జగపతి రాజు ఎస్ ఆర్ కె ఆర్ ఇంజనీరింగ్ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ కె.వి మురళీకృష్ణమరాజు, కళాశాల ఆర్ అండ్ డి డాక్టర్ పి ఏ రామకృష్ణంరాజు తదితరులు పాల్గొన్నారు. పట్టణంలోని శ్రీ విష్ణు విద్యా సంస్థల నుండి, డిఎన్ఆర్ ఇంజనీరింగ్ కళాశాల నుండి కూడా అధ్యాపకులు వచ్చి సదస్సులో పాల్గొన్నారు.

## అంగన్‌వాడీలు, మున్సిపల్ కార్మికులు, ఎస్.ఎస్. ఏ ఉద్యోగుల సమస్యలను తక్షణం పరిష్కరించండి



- ఎస్మా జీవో నెం.2ను తక్షణం రద్దు చేయాలి
- సీపీఎం జిల్లా కార్యదర్శి బి.బలరాం

**భీమవరం, జనవరి 10 (శ్రీచక్ర) :**

గత నెలరోజులుగా నుంచి శాంతియుతంగా పోరాడుతున్న అంగన్వాడీల సమస్యలను ఇప్పటికీ ప్రభుత్వం సానుకూలంగా స్పందించకపోవడం దుర్మార్గం, అని సిపిఐ జిల్లా కార్యదర్శి బి బలరాం పేర్కొన్నారు. జిల్లాలో జరుగుతున్న సమ్మె, ఆందోళనలకు మద్దతుగా బుధవారం స్థానిక పుచ్చలపల్లి సుందరయ్య భవనం వద్ద సీపీఎం ఆధ్వర్యంలో ఆందోళన చేశారు. ఈ సందర్భంగా సీపీఎం జిల్లా కార్యదర్శి బి.బలరాం మాట్లాడుతూ అంగన్వాడీ కార్యకర్తలు సమాజంలో కన్న తల్లుల్లాగా పిల్లలకు, మహిళలకు, గర్భిణీ స్త్రీలకు సేవలు అందిస్తున్నారని తెలిపారు. వారి సేవలను అనేకరకాలుగా ప్రభుత్వం ఉపయోగించుకుంటుందని గుర్తుచేశారు. కానీ న్యాయమైన సమస్యలపై ఎందుకు స్పందించడం లేదని ప్రశ్నించారు. జగన్ ఇచ్చిన హామీని అమలుచేయాలని మాత్రమే అడుగుతున్నారని వేతనం పెంపుదల, సుప్రీం కోర్టు చెప్పినట్లు గ్రాట్యుటీ పెంపుదల తక్షణం అమలు చెయ్యాలని డిమాండ్ చేశారు. న్యాయమైన పోరాటం చేస్తున్న వారిపై ఎస్మా ప్రయోగం దారుణమన్నారు. తక్షణం ఎస్మా ప్రయోగాన్ని విరమించుకోవాలని, జీవో నెం.2 ను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. మరోవైపు మున్సిపల్ కార్మికులు కూడా గత 15రోజులుగా వారి సమస్యల పరిష్కారానికి పోరాటం చేస్తున్నారని తెలిపారు. ఆరోగ్యాన్ని కూడా లెక్క చెయ్యకుండా సమాజ పరిశుభ్రం కోసం సేవ చేస్తున్నారని కొనియాడారు. అయినా ప్రభుత్వం మున్సిపల్ కార్మికుల సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో చెత్త పేర్కుపోయిందని ప్రభుత్వం వెంటనే స్పందించాలని విజ్ఞప్తి చేశారు. ఏళ్ల తరబడి ఎదుర్కొంటున్న అనేక సమస్యలపై సమగ్ర శిక్ష ఉద్యోగులు పోరాటం చేస్తున్నారని అన్నారు. అనకాపల్లిలో ఉద్యోగి మరణించడం బాధాకరం అన్నారు. అయినా ప్రభుత్వానికి చిత్తశుద్ధి లేదని మండిపడ్డారు. తక్షణం అంగన్వాడీ, మున్సిపల్ కార్మికులు, ఎస్ ఎస్ ఏ ఉద్యోగుల సమస్యలను పరిష్కరించకపోతే అన్ని రాజకీయ పార్టీలను కలుపుకుని ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తామని బి.బలరాం హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సీపీఎం జిల్లా కమిటీ సభ్యులు జెక్కంశెట్టి సత్యనారాయణ, మున్సిపల్ వర్కర్స్ యూనియన్ నాయకులు రాజు, కార్యకర్తలు రత్నకుమారి, లత, నాగరాజు మరియు తదితరులు పాల్గొన్నారు.

## మున్సిపల్ కార్మికుల విషయంలో రాష్ట్ర ప్రభుత్వం నిమ్మకు నీరెత్తినట్లువ్యవహరిస్తుంది

- సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు బి. వాసుదేవరావు
- భీమవరంలో మున్సిపల్ కార్మికుల సమ్మె 16వ రోజు





**భీమవరం, జనవరి 10 (శ్రీచక్ర) :**

మున్సిపల్ కార్మికుల సమస్యల పరిష్కారంపట్ల రాష్ట్ర ప్రభుత్వం కాలయాపన చర్యలు వేడనాడి సత్వర పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని లేనిపక్షంలో జగన్ ప్రభుత్వం తగిన మూల్యం చెల్లించుకోక తప్పదని సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు బి వాసుదేవరావు ప్రభుత్వానికి హెచ్చరించారు మున్సిపల్ కార్మికుల సమ్మె 16వ రోజు సందర్భంగా సిఐటియు ఏఐసిటీయూ ఆధ్వర్యంలో భీమవరం మున్సిపల్ ఆఫీస్ వద్ద ఒంటి కాళ్లపై నిలబడి నిరసన వ్యక్తం చేశారు సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు మాట్లాడారు 16 రోజుల నుంచి సమ్మె చేస్తున్న మున్సిపల్ కార్మికులు న్యాయమైన సమస్యలు పరిష్కారం చేయకుండా బెదిరింపు చర్యకు దిగడం దారుణమన్నారు సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం సమాన పనికి సమానమైన వేతనం ఇవ్వాలని కోరారు రాష్ట్రవ్యాప్తంగా వివిధ రూపాల్లో నిరసన తెలియజేస్తున్నా రాష్ట్ర ప్రభుత్వం నిమ్మకు నీరెత్తినట్లు ఉందని విమర్శించారు ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వ స్పందించి లేనిపక్షంలో అత్యవసర సేవలు సేవలు నిలుపుదల చేస్తామని హెచ్చరించారు ఈ కార్యక్రమంలో సిఐటియు ఏఐసిటియు జి నాని, నేలపు రాజు ఎస్కే నాగూర్ నాగమణి ఆకుల సత్యనారాయణ నేలపు అప్పన్న తదితరులు పాల్గొన్నారు.

## రజకులకు సముచిత స్థానం కల్పిస్తాం..





- రజకులు అన్ని రంగాల్లో అభివృద్ధి చెందాలి
- రాష్ట్రవ్యాప్తంగా రజకుల సమస్యలపై దృష్టి
- ఆంధ్రప్రదేశ్ ముఖ్య సలహాదారులు సజ్జల రామకృష్ణ

**భీమవరం, జనవరి 10 (శ్రీచక్ర) :**

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రిగా పదవీ బాధ్యతలు స్వీకరించిన రోజు నుండి నిరంతరం ప్రజా సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తూ బీసీలకు పార్టీలో సమస్యల స్థానం అందించి రజక వృత్తిదారులు కు జగనన్న ప్రభుత్వం అండగా నిలిచింది అని రాజకీయపరంగా అన్ని రంగాల్లో అభివృద్ధి చెందాలని అందరికీ సముచిత స్థానం అందించాలని సీఎం జగన్మోహన్ రెడ్డి పనిచేస్తున్నారని మళ్లీ తిరిగి సీఎం జగన్మోహన్ రెడ్డి నీ రజిక సోదరులంతా సైనికులుగా పనిచేసే గెలిపించాలని ప్రభుత్వ సలహాదారులు సజ్జల రామకృష్ణ అన్నారు. ఈ మేరకు విజయవాడ తాడేపల్లి వైఎస్సార్సీపీ కేంద్ర ప్రధాన కార్యాలయంలో ఏపీ రజక వృత్తిదారుల ఆత్మీయ సమావేశం రజక బీసీ కార్పొరేషన్ చైర్మన్ మీసాల రంగన్న ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ప్రభుత్వ ముఖ్య సలహాదారులు సజ్జల రామకృష్ణ, ఆంధ్రప్రదేశ్ పార్టీ ఇంచార్జ్ లేల్లి అప్పి రెడ్డి హాజరయ్యారు. ఈ కార్యక్రమానికి పశ్చిమగోదావరి జిల్లా భీమవరం రజక కార్పొరేషన్ డైరెక్టర్ రేవూరి గోగు రాజు, భీమవరం రజక టౌన్ అధ్యక్షుడు చింతాడ శ్రీనివాస్ పాల్గొని రజకుల సమస్యల పట్ల వినతి పత్రాన్ని అందించారు. ఈ సందర్భంగా సజ్జల రామకృష్ణ మాట్లాడుతూ రాష్ట్రస్థాయిలో జిల్లాల వారీగా రజకుల సమస్యలపై ప్రభుత్వం స్పందించి త్వరలో సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని రజక బీసీ వర్గానికి ఎస్సీ జాబితాలో చేర్చేందుకు సీఎం జగన్ కృషి చేస్తున్నారని అన్నారు . రజక నాయకులంతా ఐకమత్యంగా రానున్న ఎన్నికల్లో కుట్రలు కుతంత్రాలు చేసుకుంటూ ప్రజలను పక్క దోవా తొక్కిస్తున్న తెలుగుదేశం జనసేన కు పూర్తిస్థాయిలో బుద్ధి చెప్పాలని వై నాట్ 175 లో వైఎస్సార్సీపీ తగ్గేదేలే అని కార్పొరేషన్ చైర్మన్, డైరెక్టర్లు ప్రత్యేక సమావేశాలు నిర్వహించి రజక నాయకులు కార్యకర్తలను చైతన్యవంతం చేసి సీఎం జగన్మోహన్ రెడ్డి తిరిగి ముఖ్యమంత్రిగా గెలిపించాలని అన్నారు. ఇప్పటికే సంక్షేమ పథకాలు ప్రజలకి అందుతున్నవని ప్రజల్లోకి వెళ్లి జిల్లాల వారిగా నియోజకవర్గం మండలాల వారీగా, గ్రామాలు, వార్డులు ల్లో ప్రజల దగ్గరికి వెళ్లి కార్యక్రమాలు వివరించాలని అన్నారు. రజక కార్పొరేషన్ డైరెక్టర్ రేవూరి గోగు రాజు, చింతాడ శ్రీనివాస్ మాట్లాడుతూ గత కొన్ని రోజుల క్రితం భీమవరం సీఎం జగన్ అమ్మ ఒడి కార్యక్రమానికి వచ్చినప్పుడు స్వయంగా వినతి పత్రం అందించామని సీఎం స్పందించి రజకుల పట్ల ఎంతో ఆప్యాయత మాట్లాడారని అన్నారు. రాష్ట్రవ్యాప్తంగా రజకులంతా సీఎం జగన్ మాటకు కట్టుబడి ఉన్నామని సీఎంగా గెలిపిస్తామని భీమవరం నియోజకవర్గం ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్ తిరిగి ఎమ్మెల్యేగా గెలిపిస్తామని అన్నారు. అనంతరం ప్రభుత్వ సలహాదారుడు సజ్జల రామకృష్ణ రజకుల సమస్యలపై అవగాహన చేస్తూ రజకులకు రక్షణ చట్టం, 50 ఏళ్లు దాటిన వారికి పెన్షన్, రజక వృత్తిదారుల చెరువులు బట్టలు ఆరబెట్టుకునే ప్రదేశాలు కు రక్షణ, ఎస్సీ జాబితాలో చేర్చాలి, తిరుమల తిరుపతి దేవస్థానం రజకులకు ఉద్యోగాలు, రజకులకు రాజకీయల్లో ప్రాధాన్యత కల్పించాలి అని తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు, అంజిబాబు, పోసి బాబు,అడ్డలనరసింహారావు, వైజాగ్ జిల్లా డైరెక్టర్ యువ శ్రీ, ఇతర జిల్లాల నాయకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## ఫ్యాక్టరీలలో రక్షణ చర్యలపై అధికారులు పర్యవేక్షించాలి

- జిల్లాలో నమోదైన 61ఐస్ ఫ్యాక్టరీలలో రక్షణ చర్యలను పర్యవేక్షించి నివేదిక సమర్పించాలి
- జిల్లా కలెక్టర్ పి ప్రశాంతి



**భీమవరం, జనవరి 10 (శ్రీచక్ర) :**

జిల్లాలో ఉన్న అన్ని ఫ్యాక్టరీలలో తప్పనిసరిగా రక్షణ చర్యలు ఉండేలా పర్యవేక్షించాలని సంబంధిత అధికారులను జిల్లా కలెక్టర్ పి ప్రశాంతి ఆదేశించారు. బుధవారం స్థానిక కలెక్టర్ ఛాంబర్ నందు జిల్లా కలెక్టర్ పి ప్రశాంతి సంబంధిత అధికారులతో సమావేశంపై ఫ్యాక్టరీలు, పెట్రోల్ బంకులలో ఉండాల్సిన రక్షణ చర్యలపై సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో నమోదైన 61 ఐస్ ఫ్యాక్టరీలలో రక్షణ చర్యలను పర్యవేక్షించి నివేదిక అందజేయాలన్నారు. పరిశ్రమలు, ఫ్యాక్టరీలు తప్పనిసరిగా పరిశ్రమల శాఖ నుందుగానీ, కార్మిక శాఖ నందు గాని నమోదు అయి ఉండాల న్నారు. రొయ్యలు ఫ్యాక్టరీలలో ఉండే అమోనియా ఐస్ ఫ్యాక్టరీల్లో కూడా ఉంటుందని దీని ప్రమాద తీవ్రతను గుర్తించి రొయ్యల ఫ్యాక్టరీలలో చేపట్టిన రక్షణ చర్యలను ఐస్ ఫ్యాక్టరీలలో కూడా చేపట్టాలన్నారు. అలాగే పెట్రోల్ బంకులలో ఏర్పాటుచేసిన రక్షణ చర్యలపై కూడా నివేదికను అందజేయాలన్నారు. రక్షణ చర్యలపై ఎప్పటికప్పుడు ఎప్పటికప్పుడు పర్యవేక్షించి ప్రమాదాల నివారణకు కృషి చేయాలని జిల్లా కలెక్టర్ తెలిపారు. ఈ సమావేశంలో డిప్యూటీ ఇన్స్పెక్టర్ ఆఫ్ ఫ్యాక్టరీస్ ఆర్. త్రినాధరావు, డిప్యూటీ కమిషనర్ ఆఫ్ లేబర్ పి శ్రీనివాస్, జిల్లా కార్మిక శాఖ అధికారి ఎ.లక్ష్మి, జిల్లా పరిశ్రమ అధికారి యు.మంగపతి రావు, ఉయ్యాల ఆదిశేషు, తదితరులు పాల్గొన్నారు.

## కోడి పందేలు నిర్వహిస్తే చర్యలు తప్పవు

- పాలకోడేరు ఎస్సై నాళం శ్రీనివాసరావు

**వీరవాసరం, జనవరి 10 (శ్రీచక్ర) :**

భీమవరం రూరల్ సర్కిల్ పరిధిలోని పాలకోడేరు పోలీస్ స్టేషన్ పరిధిలో సంక్రాంతి సందర్భంగా ఎవరైనా ఆ సాంఘిక కార్యక్రమాలు పాల్పడితే తీవ్ర పరిణామాలు ఎదుర్కోవాల్సి ఉంటుందని పాలకోడేరు ఎస్సై నాళం శ్రీనివాసరావు బుధవారం హెచ్చరించారు.. గతంలో సంక్రాంతి సందర్భంగా కోడిపందాలు నిర్వహించిన వారిని, కోళ్లకు కత్తులు కట్టిన వారిని బైండ్ ఓవర్ చేయడం జరిగిందన్నారు. సంక్రాంతి అనగా తెలుగువారి సాంప్రదాయమైన పండుగని, దేశ విదేశాల నుంచి గ్రామాలకు బంధువులు స్నేహితులు వస్తారని వారితో కలిసి ఆనందం పంచుకోవాలని పిలుపునిచ్చారు. పాలకోడేరు మండలంలో ఎవరైనా కోడిపందాలు పేకాట గుండాట ఇతర సాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే వెంటనే తమకు సమాచారం తెలపాలని,అలా సమాచారం అందించిన వారి పేర్లను గోప్యంగా ఉంచుతామన్నారు. అసాంఘిక కార్యకలాపాల వల్ల సమాజంలో శాంతి భద్రతలు, క్షీణించి, యువత అక్రమ మార్గం పట్టే అవకాశం ఉందన్నారు. మండలంలో అన్ని గ్రామాలలోను సమాచార వ్యవస్థను బలోపేతం చేసామని పేర్కొన్నారు. శాంతి భద్రత విషయంలో మండలంలోని ప్రజలు, రాజకీయ నాయకులు పోలీస్ శాఖకు సహకరించాలని ఎస్సై నాళం శ్రీనివాసరావు విజ్ఞప్తి చేశారు.



# అయోధ్య ప్రతిష్ఠాపనకు మేము రాం

- బిజెపి రాజకీయం చేయడం మాకు ఇష్టం లేదు
- విస్పష్టంగా ప్రకటించిన కాంగ్రెస్ పార్టీ

**న్యూఢిల్లీ, జనవరి10(శ్రీచక్ర) :**

అయోధ్యలో రామ మందిర్ ప్రారంభోత్సవానికి దూరంగా ఉండాలని కాంగ్రెస్ నిర్ణయించుకుంది. ఏఐసీసీ చీఫ్ మల్లికార్జున ఖర్గే, సోనియాగాంధీ, అదిర్ రంజన్ చౌదరి హాజరు కావడం లేదని కాంగ్రెస్ ప్రకటించింది. నిర్మాణాలు పూర్తికాకుండానే రాజకీయ లబ్ది కోసమే రామ్ మందిర్ ప్రారంభిస్తున్నారని విమర్శించారు. బీజేపీ, ఆర్ఎస్ఎస్ రాజకీయ లబ్ది కోసమే కార్యక్రమం నిర్వహిస్తున్నారని ధ్వజమెత్తారు. కోట్లాది మంది సెంటిమెంట్‌ను తాము గౌరవిస్తాం.. అయోధ్యపై రాజకీయాన్ని మాత్రమే తాము వ్యతిరేకిస్తున్నామని చెప్పారు. రాముడిని దేశంలో లక్షలాది మంది పూజిస్తారు. కానీ మతం అనేది వ్యక్తిగత విషయం. కానీ ఆర్ఎస్ఎస్ , బీజేపీ చాలాకాలంగా అయోధ్యలోని ఆలయాన్ని రాజకీయ ప్రాజెక్టుగా తయారు చేశారని ఆరోపించారు. అసంపూర్తిగా నిర్మించిన అయోధ్యను బీజేపీ,ఆర్ఎస్ఎస్ ప్రారంభించడం ఎన్నికల లబ్దికోసమే ముందు ప్రారంభిస్తున్నారని స్పష్టమవుతోంది. అయితే తాము 2019 సుప్రీంకోర్టుకు కట్టుబడి ఉంటామని కాంగ్రెస్ ఓ ప్రకటనలో తెలిపింది. జనవరి 22న ప్రారంభం కానున్న అయోధ్య రామ మందిర్ ప్రారంభానికి హాజరుకావాల్సిందిగా మల్లికార్జున ఖర్గే, సోనియ గాంధీ, అధిర్ రంజన్ చౌదరికి ఆహ్వానం అందింది. ఈ క్రమంలో హాజరుకావడం లేదని ప్రకటించింది. అది భాజపా, ఆర్ఎస్ఎస్‌కు చెందిన పొలిటికల్ ప్రాజెక్ట్ అని వ్యాఖ్యానించింది. ప్రారంభోత్సవ కార్యక్రమానికి హస్తం పార్టీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే, అగ్ర నాయకురాలు సోనియా గాంధీ, సీనియర్ నేత అధీర్ రంజన్ చౌధరికి ఆహ్వానం అందిన సంగతి తెలిసిందే. ఈ ఆహ్వానాన్ని వారు తిరస్కరించారని కాంగ్రెస్ తెలిపింది.

ప్రాణ ప్రతిష్ఠ కార్యక్రమం బీజేపీ, ఆర్ఎస్ఎస్ ఈవెంట్ అని, ఇది ముమ్మాటికి ఎన్నికల మైలేజీ కోసం చేపట్టిన స్టంట్ అని విమర్శించింది. దీనిపై పార్టీ ప్రధాన కార్యదర్శి జైరామ్ రమేష్ ఒక ప్రకటన విడుదల చేశారు. దేశంలోని లక్షలాది మంది రాముని ఆరాధిస్తారని, మతం అనేది వ్యక్తిగత అంశమని ఆయన పేర్కొన్నారు. అయితే చిరకాలంగా అయోధ్యలోని రామాలయాన్ని రాజకీయ ప్రాజెక్టుగా బీజేపీ మార్చిందని ఆరోపించారు. అసంపూర్తిగా ఉన్న రామాలయ ప్రారంభోత్సవాన్ని ఎన్నికల ప్రయోజనాల

కోసమే బీజేపీ, ఆర్ఎస్ఎస్ తెరపైకి తెచ్చిందన్నారు. 2019 సుప్రీంకోర్టు తీర్పును, రాముని ఆరాధించే కోట్లాది మంది భక్తుల మనోభావాలను కాంగ్రెస్ పార్టీ కట్టుబడి ఉందని, అయితే ఇది స్పష్టంగా బీజేపీ, ఆర్ఎస్ఎస్ కార్యక్రమంగా మార్చినందున మల్లికార్జున్ ఖర్గే, సోనియాగాంధీ, అధీర్ రంజన్ చౌదరి మర్యాద పూర్వకంగా ఆహ్వానాన్ని తిరస్కరిస్తున్నట్టు జైరామ్ రమేష్ ఆ ప్రకటనలో తెలిపారు. ఇదిలా ఉండగా.. 2024 జనవరి 22న జరిగే ప్రారంభోత్సవం కోసం ఏర్పాట్లు ముమ్మరంగా సాగుతున్నాయి. రాముడి విగ్రహాన్ని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ స్వయంగా గర్భగుడిలోకి తీసుకురానున్నారు. కాశీకి చెందిన పండిట్ లక్ష్మీకాంత్ దీక్షిత్ నేతృత్వంలో ఈ కార్యక్రమం జరగనుంది. ఇక ప్రారంభోత్సవానికి తాము దూరంగా ఉంటామని సార్వత్రిక ఎన్నికల ముందు కాంగ్రెస్ వెల్లడించిన నిర్ణయం.. భాజపా, హస్తం పార్టీ మధ్య మాటల యుద్ధానికి దారితీయనుందనే విశ్లేషణలు వెలువడుతున్నాయి. మరోపక్క విపక్ష 'ఇండియా' కూటమిలోని తృణమూల్ కాంగ్రెస్ కూడా తాము హాజరుకావడం లేదని చెప్పింది. ఇవన్నీ భాజపాకు సానుకూలంగా మారనున్నాయనే అభిప్రాయం వ్యక్తం అవుతోంది.

## గుంటూరు ఆస్పత్రిలో ఉన్న వ్యక్తికి పెన్షన్ అందించిన బిజీ పాలెం వాలంటీర్



- వాలంటీర్‌ను అభినందించిన గ్రామస్తులు

**వీరవాసరం, జనవరి 10 (శ్రీచక్ర) :**

పశ్చిమ గోదావరి జిల్లా వీరవాసరం మండలం బి.జి.పాలెం గ్రామ సచివాలయంలోని పంజావేమవరం గ్రామానికి చెందిన వాకల రామకృష్ణ అత్యవసర వైద్య సేవల నిమిత్తం గుంటూరు లోని హాస్పిటల్ నందు చికిత్స పొందుతున్నారు. ఆయనకు ఇటీవల ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వం వారు నూతనంగా మంజూరు చేసిన సామాజిక భద్రత పెన్షన్స్ (వైస్సార్ పెన్షన్ కనుక)లో భాగంగా ఆయనకు నూతన పెన్షన్ మంజూరు కాబడినది. అయితే ఆయన హాస్పిటల్‌లో చికిత్స పొందుతున్న కారణంగా ఆ గ్రామానికి చెందిన 7వ క్లస్టర్ వాలంటీర్ పొలిమేర వేణుగోపాల్ బుధవారం గుంటూరు వెల్లి రెండు రోజుల పాటు హాస్పిటల్ నందు ఉండి వాకల రామకృష్ణ గారికి కొత్త పెన్షన్ అందజేశారు. వాలంటీర్ చేసిన కృషికి వాకల కుటుంబ సభ్యులు అభినందించారు.

## ఎసిబికి చిక్కిన తహసిల్దార్

**నిర్మల్, జనవరి10(శ్రీచక్ర) :**

సాగు భూమిని పట్టా చేసేందుకు లంచం తీసుకుంటూ తహసీల్దార్ ఏసీబీ అధికారులకు పట్టుబడ్డాడు. నిర్మల్ జిల్లా కడెం మండలంలోని కొత్త మద్దిపడగా గ్రామానికి చెందిన లశెట్టి రాజన్న అనే రైతుకు చెందిన వ్యవసాయ భూమి 35 గుంటలను పట్టా చేసేందుకు తహసీల్దార్ రాజేశ్వరిని కలివారు. పట్టా చేయాలంటే రూ.15 వేలు ఇవ్వాలని డిమాండ్ చేసింది. దీంతో చేసేదేమి లేక బాధితడు ఏసీబీ అధికారులను ఆశ్రయించాడు. వారి సూచనల మేరకు ఒప్పందంలో భాగంగా నాయబ్ తహసీల్దార్‌కు రూ.9 వేలు అందజేస్తుండగా ఏసీబీ అధికారులు రెడ్ హ్యాండెడ్‌గా పట్టుకున్నారు. తహసీల్దార్ రాజేశ్వరి ఆదేశం మేరకు తాను డబ్బులు తీసుకున్నట్టు నాయబ్ తహసీల్దార్ చిన్నయ్య తెలిపారు. అధికారులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## 13 నుంచి పరేడ్ గ్రౌండ్స్‌లో కైట్ ఫెస్టివల్

- సిఎం రేవంత్‌ను ఆహ్వానించిన మంత్రి జూపల్లి

**హైదరాబాద్, జనవరి10(శ్రీచక్ర) :**

తెలంగాణ పర్యాటక శాఖ ఆద్వర్యంలో నిర్వహించే ఇంటర్నేషనల్ కైట్స్ అండ్ స్వీట్స్ ఫెస్టివల్‌కు రావాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని పర్యాటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు ఆహ్వానించారు. ఈ మేరకు బుధవారం రాష్ట్ర సచివాలయంలో సీఎం రేవంత్ రెడ్డిని మంత్రి కలిసి ఆహ్వానించారు. మంత్రితోపాటు యువజన సర్వీసులు, పర్యాటక, సాంస్కృతిక శాఖ ముఖ్య కార్యదర్శి శైలజా రామయ్యర్, పర్యాటక శాఖ డైరెక్టర్ కె.నిఖిల, సాంస్కృతిక శాఖ సంచాలకులు డాక్టర్. మామిడి హరికృష్ణ, తదితరులు కలిశారు. జనవరి 13వ తేదీ నుంచి 15వ తేదీ వరకు సికింద్రాబాద్ పరేడ్ గ్రౌండ్స్‌లో ఈ కైట్ ఫెస్టివల్ జరగనుంది.ఈ ఫెస్టివల్ కు మూడు రోజుల సమయమే ఉండటంతో అన్ని ఏర్పాటు పూర్తి చేశారు. ఇప్పటికే వివిధ దేశాలు, రాష్ట్రాలకు చెందిన పలువురు ప్రతినిధులతో ఈ ఫెస్టివల్ పై మంత్రి జూపల్లి చర్చించారు.

## రామాలయానికి రాకపోవడంపై చింతించక తప్పదు

**న్యూఢిల్లీ, జనవరి10(శ్రీచక్ర) :**

అయోధ్య రామాలయంలో ఈనెల 22న జరిగే ప్రాణప్రతిష్ఠ కార్యక్రమాన్ని హాజరుకావాలంటూ వచ్చిన ఆహ్వానాన్ని కాంగ్రెస్ మాజీ అధ్యక్షురాలు సోనియాగాంధీ తిరస్కరించడంపై బీజేపీ స్పందించింది. ఇలాంటి నిర్ణయం తీసుకున్నందుకు కాంగ్రెస్ పార్టీ చింతించాల్సి వస్తుందని కేంద్ర మంత్రి, బీజేపీ నేత హర్దీప్ సింగ్ పురి అన్నారు. రామాలయ అంశంపై కాంగ్రెస్ పార్టీ మొదట్నించి ఇదే ధోరణి అవలంభిస్తోందని, ఈ విషయాన్ని ఎందుకు సీరియస్‌గా తీసుకోవడం లేదని ఆయన ప్రశ్నించారు. అయోధ్య రామాలయ ప్రాణప్రతిష్ఠ కార్యక్రమానికి దూరంగా ఉండాలని కాంగ్రెస్ పార్టీ తీసుకున్న నిర్ణయం తమకు ఎంత మాత్రం ఆశ్చర్యం కలిగించలేదని బీజేపీ నేత నలిన్ కోహ్లీ వ్యాఖ్యానించారు. అయోధ్యలో రామాలయం కోసం కొన్ని దశాబ్దాలుగా కాంగ్రెస్ ఎలాంటి చర్యలు తీసుకోలేదని, సుప్రీంకోర్టు తీర్పును జాప్యం చేస్తూ వచ్చారని, ఈ క్రమంలో ఇప్పుడు రామమందిరం ప్రాణప్రతిష్ఠకు హాజరుకావడం లేదని చెప్పడంలో ఆశ్చర్యపడేదేమీ లేదని అన్నారు. కాగా, రామాలయ ప్రారంభోత్సవ కార్యక్రమానికి హాజరుకావాలంటూ రామ్ జన్మభూమి తీర్థ క్షేత్ర ట్రస్టు పంపిన ఆహ్వానాన్ని కాంగ్రెస్ పార్టీ బుధవారంనాడు తిరస్కరించింది.

## చంద్రబాబుకు హైకోర్టులో భారీ ఊరట

- రీజినల్ రింగ్ రోడ్డు, మద్యం, ఉచిత ఇసుక కేసుల్లో
- ముందస్తు బెయిల్ మంజూరు చేస్తూ ఆదేశాలు
- మాజీ మంత్రి కొల్లు రవీంద్ర, విశ్రాంత ఐఏఎస్ నరేష్‌కు బెయిల్

**అమరావతి, జనవరి10(శ్రీచక్ర) :**

తెలుగుదేశం జాతీయ అధ్యక్షుడు, మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకు ఏపీ హైకోర్టులో భారీ ఊరట లభించింది. బుధవారం నాడు హైకోర్టులో చంద్రబాబుపై ఉన్న మూడు కేసులపై విచారణ జరిగింది. ఈ విచారణలో హైకోర్టు కీలక తీర్పు ఇచ్చింది. ఒకేసారి మూడు కేసుల్లో ముందస్తు బెయిల్ మంజూరు చేసింది. రీజినల్ రింగ్ రోడ్డు, మద్యం, ఉచిత ఇసుక కేసులల్లో ఏపీ హైకోర్టు బెయిల్ మంజూరు చేసింది. అలాగే మద్యం కేసులో నిందితులుగా ఉన్న మాజీ మంత్రి కొల్లు రవీంద్ర, విశ్రాంత ఐఏఎస్ అధికారి శ్రీనరేష్‌కు హైకోర్టు ముందస్తు బెయిల్ మంజూరు చేసింది. చంద్రబాబు తరపున సీనియర్ కౌన్సిల్స్ సిద్దార్థ లూథ్ర.. దమ్మాలపాటి శ్రీనివాస్, పోసాని వెంకటేశ్వర్లు హైకోర్టులో వాదనలు వినిపించారు. ఐఆర్ఆర్, మద్యం, ఇసుక కేసుల్లో చంద్రబాబు దాఖలు చేసుకున్న ముందస్తు బెయిల్ పిటిషన్లపై విచారణ జరిపి ఈ మేరకు నిర్ణయం ప్రకటించారు.ఏపీ స్కిల్ డెవలప్‌మెంట్ కేసులో టీడీపీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుని అరెస్ట్ చేసిన తర్వాత.. మరికొన్ని కేసులు తెరపైకి వచ్చాయి.. అమరావతి ఇన్నర్ రింగ్ రోడ్డు కేసు, మద్యం కేసు, ఇసుక కేసు.. ఇలా పలు కేసుల్లో సీఐడీ వరుసగా కేసులు నమోదు చేసింది.ఈ మూడు కేసుల్లో చంద్రబాబు ముందస్తు బెయిల్ పిటిషన్లు దాఖలు చేశారు.. స్కిల్ డెవలప్‌మెంట్ కేసులో మొదట మధ్యంతర బెయిల్ పొందిన చంద్రబాబుకు ఆ తర్వాత రెగ్యులర్ బెయిల్ కూడా మంజూరు చేసింది. ఇక, ఐఆర్ఆర్, మద్యం కేసు, ఇసుక కేసుల్లో చంద్రబాబుపై సీఐడీ కేసులు నమోదు చేయగా.. ముందస్తు బెయిల్ కోసం హైకోర్టును ఆశ్రయించారు.. ఈ కేసుల్లో విచారణ పూర్తి చేసి తీర్పు రిజర్వ్ చేసిన హైకోర్టు తాజాగా తీర్పు వెలువరించింది. ఫైబర్ నెట్ కేసులో చంద్రబాబు దాఖలు చేసుకున్న ముందస్తు బెయిల్ పిటిషన్ పై గతంలో హైకోర్టు విచారణ జరిపి తిరస్కరించింది. కేసు విచారణ కీలక దశలో ఉన్నందున ముందస్తు బెయిల్ ఇవ్వలేమని చెప్పింది. దీనిపై సుప్రీంకోర్టులో చంద్రబాబు పిటిషన్ దాఖలు చేశారు. అయితే క్వాష్ పిటిషన్ పై తీర్పు ఇవవాల్సి ఉన్నందున విచారణ జరగడం లేదు. కానీ ఆ కేసులో అరెస్టులు చేయవద్దని స్పష్టం చేసింది. సీఐడీ తనపై నమోదు చేసిన కేసులు పూర్తిగా కుట్ర పూరితమని ..ఒక్క సాక్ష్యం లేకండా.. తప్పుడు ఆరోపణతో కేసులు నమోదు చేశారని చంద్రబాబు ఆరోపిస్తున్నారు. తనపై కేసులు నమోదు చేయాలంటే ముందుగా గవర్నర్ అనుమతి తీసుకోవాలని తనకు సెక్షన్ 17ఏ వర్తిస్తుందని.. చంద్రబాబు సుప్రీంకోర్టులో క్వాష్ పిటిషన్ దాఖలు చేశారు. సుదీర్ఘ వాదనలు జరిగిన తర్వాత క్వాష్ పిటిషన్ పై తీర్పును సుప్రీం కోర్టు రిజర్వ్ చేసింది. చంద్రబాబు తరఫున సీనియర్ అడ్వకేట్ హరీశ్ సాల్వే, ఏపీ సర్కార్ తరపున సీనియర్ అడ్వకేట్ ముకుల్ రోహత్గీ వాదనలు వినిపించారు. అక్టోబర్ 18వ తేదీన ఈ క్వాష్ పిటిషన్ తీర్పు రిజర్వ్ చేశారు. ఇంత కాలం తీర్పు వెల్లడించలేదు. ఎప్పుడు వెల్లడిస్తారో స్పష్టత లేదు.ఈ లోపు చంద్రబాబుకు హైకోర్టులో ఊరట లభించింది.

## కార్యకర్త కాలపై నుంచి కెకె కారు

**హైదరాబాద్, జనవరి10(శ్రీచక్ర) :**

బీఆర్ఎస్ పార్టీ ప్రధాన కార్యాలయం 'తెలంగాణ భవన్' వద్ద ప్రమాదం జరిగింది. ఎంపీ కే.కేశవ రావు కారు ఓ కార్యకర్త కాలు పైనుంచి వెళ్లింది. భూపాలపల్లి నియోజకవర్గం చల్పూర్‌కు చెందిన శ్రీనివాస్ రెడ్డి అనే వ్యక్తి కాలుపై నుంచి వెళ్లడంతో అతడు గాయపడ్డాడు. ఈ ప్రమాదంపై బాధితుడు శ్రీనివాస్ రెడ్డి తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశాడు. అయితే ఎంపీ కేశవరావు వెంటనే స్పందించారు. కారు దిగి వచ్చి పరామర్శించారు. శ్రీనివాస్ రెడ్డిని చికిత్స కోసం తక్షణమే ఆస్పత్రికి తరలించారు. ప్రమాదానికి బాధ్యుడైన కారు డ్రైవర్‌పై ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు.

## యువతకు విద్యతో పాటు క్రీడలు అవసరం







**బాలాయపల్లి, జనవరి 10 (శ్రీచక్ర) :**

యువతకు విద్యతో పాటు క్రీడలు అవసరమని బాలాయపల్లి మండలం వైస్సార్సీపీ కన్వీనర్ వెందోటి. కార్తీక్ రెడ్డి ప్రారంభించారు పేర్కొన్నారు. బుధవారం మండలంలోని గొట్టికాడు గ్రామంలోని గొట్టి కాడు గ్రామ యూత్ ఆధ్వర్యంలో క్రికెట్ టోర్నమెంట్ ను ప్రారంబించారు.ఈ సందర్భంగా ఆమే మాట్లాడుతూ యువత విద్యతో పాటు క్రీడా రంగంలో మంచి నైపుణ్యత పొంది క్రీడా రంగంలో కూడా రాణించాలన్నారు. గ్రామీణ ప్రాంత క్రీడలు ప్రతి ఒక్క క్రీడాకారులు చక్కటి ప్రదర్శన ఇచ్చి గ్రామస్థాయి నుంచి జాతీయ స్థాయి వరకు మీ ప్రదర్శనలు తీయాలని , భవిష్యత్తులో ఇలా క్రీడా రంగంలో అత్యున్నత స్థాయికి ఎదిగి బాలాయపల్లి మండలం కు మీ గ్రామాలకు కూడా మంచి పేరు వచ్చే విధంగా కృషి చేయాలని తెలిపారు. క్రీడల్లో గెలుపు ఓటములు సహజమే , ఓడిపోయినా నిరుత్సాహం పడకూడదు. గెలిచాము అని గర్వపడవద్దు. స్నేహపూర్వకంగా క్రీడలన్నారు. ఓడిపోయినా ఓటమి విజయానికి నాందిగా భావించాలి అన్నారు.

## ఆటలతో ఆరోగ్యం.. దేవిక

**బాలాయపల్లి, జనవరి 10 (శ్రీచక్ర) :**



ఆటల ఆడడం వల్ల ఆరోగ్యంగా ఉంటారని వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధికార మహిళ అధ్యక్షురాలు రాయి దేవిక చౌదరి పేర్కొన్నారు బుధవారం మండల కేంద్రంలో ఉన్న జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఎంపీడీవో ప్రమీల రాణి ఆధ్వర్యంలో ఆడదాం ఆంధ్రకు కార్యక్రమంలో భాగంగా క్రీడల్లో గెలిచిన వారికి బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ క్రీడలు ఆడటం వల్ల ఎటువంటి అనారోగ్యాలు వాళ్లకు గుడికి కాకుండా ఉంటారన్నారు ప్రతిరోజు మహిళలు ఏదో ఒక ఆట ఆడాలని కోరారు.

**క్రీడల ఆడడం వల్ల ఉత్సాహంగా ఉంటారు..**

యువతీ యువకులు క్రీడలో ఆడడం వల్ల ప్రతి పనిలో ఉత్సాహంగా ఉంటారని వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ మండల కన్వీనర్ కార్తీక్ రెడ్డి పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రీడల ఆడడం వల్ల విద్యార్థులకు దానం పెరుగుతుందన్నారు అనంతరం గెలుపొందిన వారికి బహుమతులు అందజేశారు ఈ కార్యక్రమంలో మండల శాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# హాయ్ నాన్నా సినిమా చూసిన జాన్వీ

## మృణాల్ ఠాకూర్ నటనకు ఫిదా



దేవర' తో తెలుగు ప్రేక్షకుల ముందుకు రాబోతోన్న అతిలోక సుందరి శ్రీదేవి తనయ జాన్వీ కపూర్ తాజాగా.. తన ఇన్‌స్టా వేదికగా 'హాయ్ నాన్న' సినిమాపై స్పందించింది. రీసెంట్‌గా 'హాయ్ నాన్న' చిత్రం ఓటీటీలో విడుదల కాగా,ఈ సినిమాని చూసిన జాన్వీ కపూర్.. ఇన్‌స్టా వేదికగా సినిమాపై పొగడ్తల వర్షం కురిపించింది. మరీ ముఖ్యంగా మృణాల్ ఠాకూర్ నటనకు ప్రేమలో పడిపోయా నంటూ ఆమె చెప్పు కొచ్చింది. అలాగే దర్శకుడు, చిత్ర హీరో నేచురల్ స్టార్ నాని గురించి కూడా ఆమె గొప్పగా చెప్పు కొచ్చింది.నాని, మృణాల్ ఠాకూర్ ఉన్న పోస్టర్ షేర్ చేసిన జాన్వీ కపూర్.. మృణాల్ నీ నటనకు ప్రేమలో పడిపోయా. మొదటి ప్రయత్నంలోనే మనుసుని హత్తుకునే చిత్రాన్ని రూపొందించిన శౌర్యువ్‌కు కృతజ్ఞతలు. నాని.. ఎప్పటిలాగే చాలా గొప్పగా నటించారని, తన ఇన్‌స్టా స్టోరీస్‌లో చెప్పుకొచ్చింది. జాన్వీ కపూర్ చేసిన ఈ పోస్ట్‌పై చిత్ర నిర్మాణ సంస్థ వైరా ఎంటర్‌టైన్‌మెంట్ స్పందిస్తూ... 'మీ ప్రశంసలు మాకెంతో విలువైనవి' అని సంతోషాన్ని వ్యక్తం చేసింది. ప్రస్తుతం జాన్వీ పోస్ట్ సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. నేచురల్ స్టార్ నాని హోల్సమ్ ఫ్యామిలీ ఎంటర్‌టైనర్ 'హాయ్ నాన్న' మ్యాజికల్ బ్లాక్ బస్టర్ విజయాన్ని సాధించింది. వైర ఎంటర్‌టైన్‌మెంట్ మొదటి ప్రొడక్షన్ వెంచర్‌గా రూపొందిన ఈ చిత్రంతో శౌర్యువ్ దర్శకునిగా పరిచయమయ్యారు. మృణాల్ ఠాకూర్ హీరోయిన్‌గా నటించగా, బేబీ కియారా ఖన్నా మరో కీలక పాత్రలో కనిపించింది. ఈ చిత్రాన్ని మోహన్ చెరుకూరి, డాక్టర్ విజయేందర్ రెడ్డి తీగల నిర్మించారు. డిసెంబర్ 7న గ్రాండ్‌గా విడుదలైన ఈ చిత్రం అన్ని వర్గాల ప్రేక్షకులని అలరించి ఘన విజయాన్ని సాధించింది. రీసెంట్‌గానే ఈ చిత్రం నెట్‌ఫ్లిక్స్ ఓటీటీలో విడుదలై.. అక్కడ కూడా మంచి ఆదరణను చూరగొంటోంది.

# గుంటూరులో మహేశ్ బాబు ఎమోషనల్



మహేష్ బాబు , త్రివిక్రమ్ శ్రీనివాస్ కాంబినేషన్ లో వస్తున్న 'గుంటూరు కారం' ప్రీ రిలీజ్ వేడుక గుంటూరులో జరిన సందర్భంగా నటుడు మహేశ్ బాబు ఎమోషనల్ అయ్యారు. తన తండ్రి కృష్ణ ఉండివుంటే సినిమా మంచిచెడుతు చెప్పేవారని..ఇప్పుడు ఆయన లేనందున మీరే ఇక అంతా చూసుకోవాలని అంటూ అబిమానులను వేడుకున్నారు. ఈ వేడుకకు వేలాదిమంది మహేష్ బాబు అభిమానులు తరలివచ్చి ఈ వేడుకని జయప్రదం చేశారు. ఇదే వేడుకలో మహేష్ బాబు చాలా భావోద్వేగానికి కూడా గురయ్యారు. ఈ 'గుంటూరు కారం' సినిమా మొదలుపెట్టిన తరువాత మహేష్ బాబు తన తండ్రి అయిన సూపర్ స్టార్ కృష్ణ గారిని పోగొట్టుకున్నారు. అంతకు ముందు తల్లి ఇందిరాదేవిని కూడా పోగొట్టుకున్నారు. ఇలా తల్లిదండ్రులను ఒకే ఏడాది పోగొట్టుకొని వున్న బాధలో ఈ 'గుంటూరు కారం' సినిమా షూటింగ్ చేశారు.మధ్యలో కూడా ఎన్నో అవాంతరాలు, ఈ సినిమా గురించి ఎన్నో వార్తలు వచ్చినా సినిమా షూటింగ్ మాత్రం ఆగకుండా, జనవరి 12న విడుదల చేస్తున్నాం అని ఆ తేదీకే అనుకొని నిరంతరం పని చేశారు. ముందు పూజ హెగ్డే అనుకున్నారు, ఆమె తప్పుకుంది, ఆమెకి బదులుగా శ్రీలీల వచ్చింది, తరువాత మీనాక్షి చౌదరి కూడా ఇందులో రెండో కథానాయికగా చేసింది. సినిమాటోగ్రఫర్ మధ్యలో తప్పుకున్నాడు, వేరే అతను వచ్చాడు, అయినా సినిమా అనుకున్నట్టుగానే పూర్తి చేసి అనుకున్న తేదీకి విడుదల చేస్తున్నారు. 'గుంటూరు కారం' ప్రీ రిలీజ్ వేడుక హైదరాబాదులో జరగాల్సి వుండింది, కానీ ఇక్కడ అనుమతి దొరకలేదు, ఏమి చెయ్యాలా అని అలోచించి గుంటూరు పట్టణంలో చేద్దామని అక్కడ అనుమతి తీసుకున్నారు. ఈ వేడుకకి వచ్చిన అభిమానుల సందోహాన్ని చూసి మహేష్ బాబు ఎంతో భావోద్వేగానికి గురయ్యారు. 'నాన్నగారు ఉంటే అతని ఫోన్ కాల్ కోసం ఎదురు చూసేవాడిని. అతను సినిమా ఎలా వుంది కలెక్షన్స్ అన్నీ చెప్పేవారు, ఇప్పుడు నాన్నగారు లేరు, నాకు అమ్మయినా, నాన్నయినా అన్నీ మీరే! మీరే నాకు సినిమా ఎలా వుందో చెప్పాలి,' అంటూ భావోద్వేగానికి గురయ్యారు.

# హిందీ నేర్చుకోవద్దని ఎవరూ అనలేదు

## మెర్రీ క్రిస్మస్ చిత్ర ప్రమోషన్‌లో విజయ్ సేతుపతి



రాష్ట్రంలో హిందీని నేర్చుకోవద్దని ఎవరూ చెప్ప లేదని, బలవంతంగా రుద్దవద్దని మాత్రమే అంటున్నారని నటుడు 'మక్కల్ సెల్వన్' విజయ్ సేతుపతి అన్నారు. ఆయన హీరోగా నటించిన 'మెర్రీ క్రిస్మస్' చిత్రం ప్రమోషన్‌లో భాగంగా చెన్నైలో జరిగిన కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఆయన హిందీ లాంగ్వేజ్‌పై జరుగుతున్న కాంట్రవర్సీపై మాట్లాడారు. నాకు కొంతమేర మాత్రమే హిందీలో మాట్లాడటం తెలుసు. ఐదు హిందీ చిత్రాల్లో నటించా. తమిళనాడులో హిందీని నేర్చుకోవద్దని ఎవరూ చెప్పడం లేదు. బలవంతంగా రుద్దవద్దని మాత్రమే చెబుతున్నారు. ఇక్కడ అనేక మంది హిందీని అభ్యసిస్తున్నారు. వీరిపై ఎవరి ఒత్తిడి లేదు. ఈ విషయం గురించి మంత్రి పళనివేల్ త్యాగరాజన్ గతంలో వివరించారు. ఇక్కడ ఈ ప్రశ్న అసందర్భం. ఓటీటీలు అందుబాటులోకి వచ్చిన తర్వాత భాషా సరిహద్దులను అభిమానులు చూడటం లేదు. నా కుమారుడు సూర్య హీరోగా పరిచయమవుతూ నటిస్తున్న తొలి చిత్రం 'ఫీనిక్స్'. మా గురించి బయట చెప్పుకోవద్దని మేం నిర్ణయం తీసుకున్నాం. అందుకే నా కుమారుడి చిత్ర ప్రారంభోత్సవ పూజకు వెళ్లలేదని విజయ్ సేతుపతి పేర్కొన్నారు. విజయ్ సేతుపతి, బాలీవుడ్ బ్యూటీ కత్రినా కైఫ్ జంటగా నటించిన 'మెర్రీ క్రిస్మస్' చిత్రానికి శ్రీరామ్ రాఘవన్ దర్శకుడు. టీను ఆనంద్, సంజయ్‌కపూర్, వినయ్ పాథక్, ప్రతిమా ఖన్నన్, రాధికా ఆప్టే, అశ్విన్ ఖల్సేకర్ తదితరులు ఇతర పాత్రలను పోషించారు. రమేష్ తారణి, సంజయ్ రౌత్రే, జయ తారణి, కెవల్ గార్గ్ నిర్మాతలు. ఈనెల 12వ తేదీన సంక్రాంతి పండుగను పురస్కరించుకుని తమిళం, హిందీ భాషల్లో ఈ చిత్రాన్ని విడుదల చేయనున్నారు.

Printed and Published and Owned by **Dr. K. HARINATHA REDDY** on behalf of **Abhyudaya Publications, cell : 098483 34101, Printed at Abhyudaya Publications,** D. No. 203 IInd Floor, SOMA Arcade, Raj Theater Road, Kurnool - 518004, Kurnool Dist., Andhra Pradesh and Published From **Abhyudaya Publications,** D. No. 203 IInd Floor, SOMA Arcade, Raj Theater Road, Kurnool - 518004, Kurnool Dist., Andhra Pradesh, **Editor : Gudur Gopal**, **RNI No. APTEL/2012/46940**, e-mail: **sreechakratelugu@gmail.com.**